12-06-2025
గురువారం
మల్కాజిగిరి

jayabheriinews

JAYABHERIDAILY.COM
తెలుగు దినపత్రిక
ప్రభాత
# జయభేరి
ప్రజల పక్షాన అక్షర యజ్ఞం
సంపుటి : 02 | సంచిక : 255 | పేజీలు : 8 | వెల : 4
ఎడిటర్ మోతె రఘు తిరుపతి రెడ్డి

JB జయభేరి



2 లో

# విచారణకు హాజరైన కేసీఆర్

- 50 నిమిషాల పాటు వన్ టూ వన్ ప్రశ్నలు
- BRK భవన్‌లో న్యాయవిచారణ
- ఇవే ఆయనకి కొత్త కాదు.. కుట్రలు, తప్పుడు ఆరోపణలు ఎన్నో చూసిన... కానీ ప్రతి సారీ నిజమే గెలిచింది
- కాళేశ్వరం స్కీం కాదు, రైతుల జీవనరేఖ! కాంగ్రెస్ అబద్ధాలకి ప్రజలే జవాబు చెబుతారు
- తెలంగాణకి తెలంగాణ ఇచ్చిన నాయకుడిని చరిత్ర మరిచేది లేదు!

**జయభేరి, హైదరాబాద్, జూన్ 11 :**

కాళేశ్వరంపై మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ విచారణ ముగిసింది. కేసీఆర్‌ను వన్ టు వన్ విచారించిన జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్.. పలు కీలక వివరాలను అడిగి తెలుసుకుంది. మధ్యాహ్నం 12గంటలకు మొదలైన కేసీఆర్ విచారణ.. 50 నిమిషాల పాటు కొనసాగింది. కాళేశ్వరం ప్రాజెక్టుపై కేసీఆర్‌కు కమిషన్ పలు కీలక ప్రశ్నలు సంధించినట్లు తెలుస్తోంది. కాళేశ్వరం ప్రాజెక్టు అంశంలో మాజీ సీఎం కేసీఆర్ విచారణ పూర్తి అయింది. దాదాపు 50 నిమిషాల పాటు ఈ ఆయన్ని కమిషన్ విచారించింది. అనుమానం ఉన్న వివిధ అంశాలపై ప్రశ్నించింది. ఉదయం 11 గంటలకు బీఆర్కే భవన్‌లో జరిగే పీసీ ఘోష్ విచారణకు కేసీఆర్ హాజరయ్యారు. ఆయన్ని కమిటీ హాల్‌లోకి తీసుకెళ్తే తనకు వేరుగా విచారించాలని రిక్వస్ట్ చేశారు కేసీఆర్. ఆయన అభ్యర్థనను ఘోష్ అంగీకరించారు. మిగతా నాయకులను బయటకు పంపేశారు. కేసీఆర్‌ను ఓ రూమ్‌లో ఉంచి ప్రశ్నలు అడిగినట్టు సమాచారం అందుతోంది. జలుబు ఉందని అందుకే తాను గట్టిగా మాట్లాడలేనని కేసీఆర్ చెప్పారని సమాచారం. ఎక్కువ మంది ఉన్న హాల్‌లో విచారిస్తే తన మాట సరిగా వినిపించకపోవచ్చని కూడా వివరించారు. ఆయన అభ్యర్థనను మన్నించిన పీసీఘోష్ కమిషన్ ఒంటరిగా ప్రత్యేక రూమ్‌లో విచారించేందుకు ఓకే చెప్పింది. విచారణ సందర్భంగా తన వెంట తెచ్చుకున్న కీలకమైన డాక్యుమెంట్స్‌ను కూడా కేసీఆర్ అధికారులకు వివరించారని తెలుస్తోంది.

# ఎవరికి ఏ శాఖ.. ఎంటో...

- తెలంగాణలో కొత్త మంత్రులకు శాఖల కేటాయింపు
- అడ్లూరి లక్ష్మణ్‌కు ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ సంక్షేమ బాధ్యతలు
- గడ్డం వివేక్‌కు కార్మిక, మైనింగ్ శాఖల అప్పగింత
- వాకిటి శ్రీహరికి క్రీడలు, యువజన సర్వీసులు, పశుసంవర్ధక శాఖలు
- ముఖ్యమంత్రి వద్ద ఉన్న శాఖలనే కొత్త మంత్రులకు కేటాయింపు
- మంత్రివర్గంలో 15కు చేరిన సభ్యుల సంఖ్య



**జయభేరి, హైదరాబాద్, జూన్ 11:**

తెలంగాణ క్యాబినెట్ విస్తరణ నేపథ్యంలో శాఖల కేటాయింపు చర్చనీయాంశంగా మారింది. మంత్రుల శాఖల విషయంలో సీఎం రేవంత్ రెడ్డి రెండు రోజులు హస్తినలో మకాం వేసి పార్టీ అధిష్టానంతో చర్చలు జరిపారు. కొత్త మంత్రులకు శాఖల కేటాయింపు సందర్భంగా పాత మంత్రుల శాఖల్లోనూ మార్పులు చేర్పులు చేయాలని చూస్తున్నారట. కేసీ వేణుగోపాల్, మల్లికార్జున్ ఖర్గే, రాహుల్ గాంధీతో భేటీ అయిన సీఎం రేవంత్..కొత్త మంత్రులకు శాఖల కేటాయింపుతో పాటు పాత మంత్రుల శాఖల పనితీరుపై కూడా అధిష్టానంతో చర్చించారట.ఏడాదిన్నర క్రితం మంత్రులుగా బాధ్యతలు చేపట్టిన మంత్రుల్లో కొందరి పనితీరు సరిగ్గా లేదనే చర్చ జరిగిందట. సిట్టింగ్ మంత్రుల పనితీరు, అవినీతి ఆరోపణలపై ఆరా తీసిన రాహుల్ గాంధీ.. శాఖల మార్పులు, చేర్పులపై కీలక నిర్ణయం తీసుకున్నట్లు కాంగ్రెస్ వర్గాలు చెబుతున్నాయి. నేరుగా రాహుల్ గాంధీ మంత్రుల ప్రోగ్రెస్ రిపోర్ట్, వాళ్ల మీద వచ్చిన అలిగేషన్స్ మీద ఫోకస్ పెట్టడంతో శాఖల పునః ప్రక్షాళన ఖాయమన్న టాక్ వినిపిస్తోంది. ఇక మరికొందరు మంత్రులకు రెండు, మూడు కీలకమైన శాఖలు కూడా ఉన్నాయి. వీటి విషయంలో సమీక్ష చేయాలని నిర్ణయించారట.ఇక సీఎం రేవంత్‌రెడ్డి దగ్గర కూడా కొన్ని కీలక శాఖలున్నాయి. ముఖ్యమంత్రి దగ్గర హోంశాఖ, మున్సిపల్ అర్బన్ డెవలప్మెంట్, విద్యాశాఖ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, గనులశాఖ, స్పోర్ట్స్, యువజన సర్వీసులు, కార్మికశాఖ, న్యాయశాఖ, పశుసంవర్ధకశాఖలు ఉన్నాయి. వీటిలో విద్యాశాఖ విషయంలో సీఎం గతంలోనే క్లారిటీ ఇచ్చారు. విద్యాశాఖను పూర్తిగా తన దగ్గరే పెట్టుకొని ప్రక్షాళన చేస్తానని స్పష్టం చేశారు.ఇక మూసీ ప్రక్షాళన, ఆక్రమణల తొలగింపు కోసం ఏర్పాటు చేసిన హైడ్రా వంటి వాటినీ తానే పర్యవేక్షించాలని కూడా సీఎం అనుకుంటున్నారట. ఈ నేపథ్యంలో తన దగ్గరున్న మున్సిపల్ శాఖను కూడా సీఎం

...మిగతాది 2 లో



# తల్లికి వందనం

## విద్యార్థులకు వరం.. ఖాతాలో రూ.15 వేలు జమ

**జయభేరి, తిరుపతి, జూన్ 11 :**

పిల్లలకు ఇచ్చే గొప్ప బహుమతి ఏదైనా ఉందంటే.. అది 'విద్య'. జీవితాలను మార్చేసే ఆయుధం చదువే. అలాంటి చదువు.. పేదరికం కారణంగా ఏ పిల్లవాడికీ దూరం కాకూడదు. ఈ లక్ష్యంతోనే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తీసుకొచ్చిన పథకం 'తల్లికి వందనం' . పేదరికం కారణంగా విద్యను మధ్యలోనే ఆపకుండా విద్యార్థులు తమ చదువును కొనసాగించడానికి ఆర్థిక చేయూత అందించడం ఈ పథకం ఉద్దేశ్యం. ఆంధ్రప్రదేశ్‌లో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం 'సూపర్ సిక్స్' హామీలలో ఈ పథకం ఒకటి. చంద్రబాబు నాయుడు ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'తల్లికి వందనం' పథకం, గత ప్రభుత్వ 'అమ్మ ఒడి' పథకం వివరాలు, వాటి మధ్య తేడాలు, అర్హతలు, దరఖాస్తు ప్రక్రియ తదితర పూర్తి వివరాలు ఇక్కడ తెలుసుకోండి..

**తల్లికి వందనం పథకం అంటే ఏమిటి?**

పేద పిల్లలు చదువును మధ్యలోనే ఆపకుండా కొనసాగించేందుకు తల్లికి వందనం పథకం కింద రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక

...మిగతాది 2 లో

# హైడ్రా చేతుల్లోకి గ్రేటర్

- మాన్ సూన్ పనులు అప్పగింత

**జయభేరి, హైదరాబాద్, జూన్ 11:**




జీహెచ్ ఎంసీ నుంచి మరిన్ని అధికారాలు హైడ్రా అధీనంలోకి వెళ్లాయి. లేటెస్ట్‌గా మాన్‌సూన్ ఎమర్జెన్సీ పనులను జీహెచ్ ఎంసీ నుంచి బదిలీ చేసి హైడ్రా పరిధిలోకి తెస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు ఇవ్వడం చర్చనీయాంశంగా మారింది. మాన్‌సూన్ యాక్షన్ ప్లాన్ పనులు చేపట్టేందుకు టెండర్లు పిలిచి వానాకాల విపత్తు నిర్వహణ పనులను కూడా చేపడుతోంది హైడ్రా.ఇటీవల జీహెచ్ ఎంసీ రూ.11 కోట్లతో మాన్‌సూన్ ఎమర్జెన్సీ, ఇన్‌స్టంట్ రిపేర్స్ టీమ్ టెండర్లలో గోల్‌మాల్ వ్యవహారం పెద్ద దుమారం లేపింది. ఈ ఇష్యూపై ఎమ్మెల్సీ కవిత లేఖ రాయడంతో ఈ అంశంపై ఫోకస్ పెట్టింది ప్రభుత్వం. టెండర్ల అవకతవలకు ఇష్యూకు చెక్ పెట్టేలా నుంచి బదిలీ చేస్తూ హైడ్రాకు మాన్‌సూన్ ఎమర్జెన్సీ పనులను అప్పగించింది రేవంత్ సర్కార్.వర్షాకాలంలో గ్రేటర్ డిస్కం, జీహెచ్ ఎంసీ , పోలీస్, జలమండలి, హైడ్రా శాఖలు అత్యంత కీలకం.

...మిగతాది 3 లో

# కరోనా పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



**జయభేరి, న్యూ డిల్లీ, జూన్ 11 :**

దేశంలో కరోనా వైరస్ కలకలం రేపుతోంది. గత కొన్నిరోజులుగా అన్ని రాష్ట్రాల్లోనూ కొత్త కేసులు వెలుగు చూస్తున్నాయి. తాజాగా దేశంలో క్రియాశీల కేసుల సంఖ్య 7వేలు దాటింది. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. ముందు జాగ్రత్త చర్యలు చేపడుతోంది. ఇందులో భాగంగానే ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ తో భేటీకి ముందు మంత్రులు, ఇతర ప్రముఖులు తప్పనిసరిగా ఆర్టీపీసీఆర్ టెస్టు చేయించుకునేలా అధికారులు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిసింది. ఈ మేరకు సంబంధిత వర్గాలను ఊటంకిస్తూ ప్రముఖ జాతీయ మీడియా ఇండియా టుడే నివేదిస్తోంది.కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ డేటా ప్రకారం మంగళవారం ఉదయం 8 గంటల నుంచి బుధవారం ఉదయం 8 గంటల వరకూ 306 మందికి పాజిటివ్‌గా తేలింది. కేరళలో అత్యధికంగా నిన్న ఒక్కరోజే 170 కేసులు బయటపడ్డాయి. ఆ తర్వాత గుజరాత్‌లో 114 కేసులు వెలుగు చూశాయి. తాజా కేసులతో కలిపి దేశంలో మొత్తం యాక్టివ్ కేసుల సంఖ్య 7,121కు పెరిగింది. ఈ ఏడాది జనవరి నుంచి ఇప్పటి వరకూ 8,573 మంది మహమ్మారిబారి నుంచి కోలుకున్నారు. 24 గంటల్లో ఆరు మరణాలు సంభవించాయి. మహారాష్ట్రలో ఒకరు, కర్ణాటకలో ఇద్దరు, కేరళలో ముగ్గురు కొవిడ్ కారణంగా ప్రాణాలు కోల్పోయారు. దీంతో ఈ ఏడాది ఇప్పటి వరకూ కరోనా కారణంగా మరణించిన వారి సంఖ్య 74కి ఎగబాకింది.

# సింగర్ మంగ్లీ బర్త్ డే పార్టీలో గంజాయి



**జయభేరి, హైదరాబాద్, జూన్ 11:**

ప్రముఖ సింగర్ మంగ్లీ బర్త్ డే పార్టీ హైదరాబాద్‌లో హాట్ టాపిక్‌గా మారింది. ఆమె పుట్టినరోజు సందర్భంగా మంగళవారం రాత్రి తన స్నేహితులకు పార్టీ ఏర్పాటు చేశారు. చేవెళ్లలోని త్రిపురా రిసార్ట్‌లో ఈ బర్త్ డే పార్టీ జరిగినట్లుగా సమాచారం. పక్కా సమాచారం అందుకున్న పోలీసులు త్రిపురా రిసార్ట్‌పై దాడులు నిర్వహించి.. భారీగా విదేశీ మద్యం స్వాధీనం చేసుకున్నారు. ఈ క్రమంలోనే పలువురికి డ్రగ్స్ పరీక్షలు నిర్వహించగా.. పాజిటివ్ రిపోర్ట్ వచ్చింది. గంజాయి పాజిటివ్ రిపోర్ట్ వచ్చిన వారిపై కేసు నమోదు చేశారు చేవెళ్ల పోలీసులు.సింగర్ మంగ్లీ.. తెలంగాణ ఫోక్ సాంగ్స్‌తో పాపులర్ అయ్యింది. బతుకమ్మ నుంచి బోనాల పాటల వరకూ మంగ్లీ పాడని పాట లేదు. ఆమె గాత్రానికి శ్రోతలు ఫిదా కావాల్సిందే. పక్కా ఫోక్ సాంగ్ అయినా.. సినిమా పాటలు అయిన తన గాత్రంతో మెస్మరైజ్ చేసింది. ఇప్పటివరకు అనేక చిత్రాల్లో సూపర్ హిట్ సాంగ్స్ ఆలపించింది మంగ్లీ. న్యూస్ యాంకరింగ్ ద్వారా కెరీర్ స్టార్ట్ చేసిన మంగ్లీ.. ఆ తర్వాత ప్రైవేట్ పాటలతో పాపులర్ అయ్యింది. ముఖ్యంగా బతుకమ్మ, బోనాలు, శివరాత్రి పాటల ద్వారా తనకంటూ ఓ ఫేమ్ క్రియేట్ చేసుకుంది. ఇక ఇప్పుడు సినిమాలు, ఈవెంట్లలో పాటలు పాడుతూ బిజీగా ఉంటుంది.కెరీర్ మంచి ఫాంలో ఉండి.. తనకంటూ ఓ గుర్తింపు తెచ్చుకున్న మంగ్లీ..ఇప్పుడు ఇలా వివాదంలో చిక్కుకోవడం షాకిస్తుంది. ఇన్నాళ్లు పల్లె పాటలతో అలరించిన మంగ్లీ బర్త్ డే వేడుకలలో డ్రగ్స్ లభించడం ఇప్పుడు ఇండస్ట్రీలోనే హాట్ టాపిక్ గా మారింది.




# కేసీఆర్ వెంట్రుక కూడా పీకలేరు

2 లో

# మస్క్ కు పుతిన్ పిలుపు

**జయభేరి, మాస్కో, జూన్ 11:**



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ మధ్య సంబంధాలు గత కొంతకాలంగా ఒడిదొడుకులకు లోనవుతున్నాయి. మే నెలలో రిపబ్లికన్ పార్టీ ప్రవేశపెట్టిన ట్యాక్స్ బిల్లును మస్క్ వ్యతిరేకించడం ఈ వివాదానికి ప్రధాన కారణంగా మారింది. ఇరువురూ ఒకరిపై ఒకరు తీవ్ర విమర్శలు చేసుకున్నారు. ట్రంప్ సన్నిహితుడు, గతంలో శ్వేతసౌధం సలహాదారుడిగా పనిచేసిన స్టీవ్ బెనాన్, మస్క్‌ను 'అక్రమ వలసదారు'గా అభివర్ణించి, అతన్ని దేశం నుంచి బహిష్కరించాలని, అలాగే స్పేస్ఎక్స్ సంస్థను సీజ్ చేయాలని అమెరికా ప్రభుత్వాన్ని కోరారు. ఈ ఘటనలు మస్క్‌పై రాజకీయ ఒత్తిడిని మరింత పెంచాయి.ఈ వివాదం నడుస్తున్న తరుణంలో రష్యా

...మిగతాది 3 లో

మొదటిపేజీ తరువాయి

## ఎవరికి ఏ శాఖ.. ఏంటో...

ఎవరికి ఇచ్చే అవకాశం లేదంటున్నారు. ఇక మిగతా శాఖలను కొత్త మంత్రులకు ఇచ్చే అవకాశం ఉంది.అలాగే పాత మంత్రుల దగ్గరున్న శాఖల్లో కూడా కోత విధించి కొత్త వారికి ఇస్తారని చెబుతున్నారు. ఈ క్రమంలో మంత్రులు శాఖల మార్పులు పెద్ద చర్చకు దారి తీసే అవకాశం ఉంది. సీయంతో పాటు డిప్యూటీ సీయం భట్టి, కీలక శాఖలు పర్యవేక్షిస్తున్న మంత్రులు ఉత్తమ్, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, దామోధర రాజనర్సింహల శాఖలు కూడా మారనున్నాయనే టాక్ నడుస్తోంది. అటు రెండు శాఖలను పర్యవేక్షిస్తున్న కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్, జూపల్లి శాఖల్లోనూ మార్పులు తప్పవని తెలుస్తోంది. మొత్తానికి మంత్రుల శాఖల కేటాయింపు తెలంగాణ పాలిటిక్స్‌లో ఆసక్తికరంగా మారింది. పాత మంత్రుల శాఖల్లో ఎవరెరికి కోతలు పడుతాయనేది.. కొత్త వారికి కేటాయించే శాఖలు ఏమిటనేది మరికొన్ని గంటల్లో తేలిపోనుంది. అయితే సీయం రేవంత్ తో రాహుల్, ఖర్గే, కేసీ వేణుగోపాల్ లు శాఖల్లో మార్పులు చేర్పులపై కీలక చర్చలు జరిపిన తర్వాత... మంత్రి ఉత్తమ్ ను ఢిల్లీకి అధిష్టానం పిలవడం ఆసక్తిరేపుతోంది. ఒకరిద్దరు మంత్రుల శాఖలు మినహా దాదాపు అందరి శాఖల్లోనూ మార్పులు తప్పకపోవచ్చని తెలుస్తోంది.

## తల్లికి వందనం

సాయం అందిస్తుంది. ఈ పథకం కింద అర్హులైన ప్రతి విద్యార్థికి ఏటా రూ. 15,000 ఆర్థిక సహాయం అందిస్తారు. ప్రైవేట్ పాఠశాలలో చదివే విద్యార్థులకు కూడా ఇది వర్తిస్తుంది. కుటుంబంలో ఎంత మంది పిల్లలు ఉంటే అంత మంది పిల్లలకు ఈ సాయం అందిస్తారు. ఈ మొత్తాన్ని తల్లి బ్యాంక్ ఖాతాలో నేరుగా జమ చేస్తారు.

**తల్లికి వందనం పథకం అర్హతలు:** దరఖాస్తుదారు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నివాసి అయి ఉండాలి. విద్యార్థి 1వ తరగతి నుంచి 12వ తరగతి వరకు ప్రభుత్వ లేదా ప్రభుత్వ గుర్తింపు పొందిన ప్రైవేట్ పాఠశాలలో చదువుతుండాలి. విద్యార్థికి కనీసం 75% హాజరు తప్పనిసరి. విద్యార్థి తల్లి పేరు మీద బ్యాంక్ ఖాతా ఉండాలి. ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు చెందిన పిల్లలే ఈ పథకానికి అర్హులు (పేదరిక రేఖకు దిగువన ఉండాలి). ప్రభుత్వ ఉద్యోగులు, ఎమ్మెల్యే, ఎంపీ, ఎమ్మెల్సీ తదితర ప్రజా ప్రతినిధుల పిల్లలు ఈ పథకానికి అర్హులు కారు.

**తల్లికి వందనం పథకం దరఖాస్తు విధానం:** ప్రభుత్వ పాఠశాలలు, ప్రైవేట్ పాఠశాలల్లో చదువుతున్న పేద పిల్లలకు ఈ పథకాన్ని వర్తింపజేస్తారు. ఆయా పాఠశాలల నుంచి డేటాను సేకరించి లబ్ధిదారులకు నేరుగా బ్యాంకు ఖాతాల్లో రూ.15000 జమ చేస్తారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడిని సంప్రదించి ఈ పథకం కింద పేరు నమోదు చేయించుకోవచ్చు. కుటుంబ వార్షిక ఆదాయం 2 లక్షల కంటే తక్కువ ఉన్న వారికే ఈ పథకం వర్తిస్తుంది. గత ప్రభుత్వంలో 'అమ్మ ఒడి' పేరుతో ఈ పథకాన్ని అమలు చేశారు. దాదాపుగా అమ్మ ఒడి పథకం కింద లబ్ధి పొందిన విద్యార్థులందరికీ తల్లికి వందనం పథకం కింద లబ్ధి చేకూరుతుంది. మరొక ముఖ్యమైన విషయం ఏమిటంటే.. గతంలో అమ్మ ఒడి పథకం కింద ఇచ్చే 15 వేల రూపాయల్లో పాఠశాల నిర్వహణ ఖర్చుల నిమిత్తం రూ.2000 కట్ చేయగా.. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం రూ.15000 మొత్తం తల్లుల ఖాతాల్లో జమ చేస్తామని తెలిపింది. ఇక కొత్తగా ఈ పథకం కింద చేరేందుకు ప్రభుత్వం త్వరలో మార్గదర్శకాలను విడుదల చేసే అవకాశం ఉంది.

**ఆన్‌లైన్ దరఖాస్తు విధానం:** ప్రస్తుతం తల్లికి వందనం పథకానికి దరఖాస్తు చేసుకునేందుకు ఆన్‌లైన్ విధానం అందుబాటులో లేదు. ఈ పథకం కోసం ప్రత్యేకంగా అధికారిక వెబ్‌సైట్, దాని ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకునే సదుపాయాన్ని భవిష్యత్తులో తీసుకొచ్చే అవకాశం ఉంది.

**తల్లికి వందనం పథకం ధరఖాస్తుకు అవసరమైన పత్రాలు:** ఆధార్ కార్డు (తల్లి మరియు విద్యార్థి). తల్లి పేరు మీద ఉన్న బ్యాంక్ ఖాతా వివరాలు. పాఠశాల రికగ్నిషన్ సర్టిఫికెట్ (లేదా విద్యార్థి ప్రస్తుత పాఠశాల నుండి ధృవీకరణ). ఆదాయ ధృవీకరణ పత్రం. అడ్రస్ ప్రూఫ్, విద్యార్థి హాజరు వివరాలు, పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోలు (విద్యార్థి, తల్లి) లింకింగ్ తప్పనిసరి.. తల్లికి వందనం పథకం ద్వారా ప్రయోజనం పొందాలంటే, విద్యార్థి తల్లి బ్యాంక్ ఖాతాను ఆధార్‌తో అనుసంధానించడం (NPCI లింకింగ్) తప్పనిసరి. సంబంధిత బ్యాంకుకు వెళ్లి ఈ ప్రక్రియను పూర్తి చేసుకోవచ్చు. లేదా నెట్ బ్యాకింగ్, మొబైల్ యాప్ ద్వారా కూడా ఆధార్‌ను లింక్ చేసుకునే అవకాశం ఉంది. మీ సేవా కేంద్రాల ద్వారానూ ఈ ప్రక్రియను పూర్తి చేసుకోవచ్చు. ఎన్‌పీసీఐ లింకింగ్ అయ్యిందో, లేదో కూడా మీ సేవా కేంద్రాల ద్వారా చెక్ చేసుకోవచ్చు. NPCI అధికారిక వెబ్‌సైట్ https://www.npci.org.in ద్వారా కూడా చెక్ చేసుకోవచ్చు.బ్యాంక్ ఖాతాతో ఆధార్‌ను లింక్ చేయడం వల్ల లబ్ధిదారుల గుర్తింపు తేలిగ్గా ఉంటుంది. అంతేకాకుండా ఈ పథకం నిధులు పక్కదారి పట్టే అవకాశం ఉండదు. పథకం పారదర్శకంగా అమలు చేసేందుకు వెసులుబాటు కలుగుతుందని అధికారులు చెబుతున్నారు.దీంతో పాటు తల్లి, వారి పిల్లల వివరాలను హౌస్ హోల్డ్ డేటా బేస్‌లో నమోదు చేయించుకోవాలి. హౌస్ హోల్డ్‌లో కూడా ఈకేవైసీ చేయాలి. విద్యార్థి తల్లి బ్యాంక్ అకౌంట్‌కు ఈకేవైసీ ప్రక్రియ కూడా పూర్తి చేసి ఉండాలి.

**తల్లికి వందనం స్కీమ్ ఎంపిక ప్రక్రియ:**
దరఖాస్తుదారులు సమర్పించిన పత్రాలను పరిశీలించి ఆధారంగా అర్హత ప్రమాణాలను గుర్తిస్తారు. కుటుంబం ఆర్థిక స్థితి, విద్యార్థి హాజరు శాతం లాంటి అంశాల ఆధారంగా ఎంపిక ప్రక్రియ జరుగుతుంది. అర్హులైన తల్లుల బ్యాంక్ ఖాతాలకు నేరుగా నగదు జమ చేస్తారు.'తల్లికి వందనం పథకం ఆంధ్రప్రదేశ్‌లో విద్యార్థుల విద్యకు మద్దతుగా కూటమి ప్రభుత్వం తీసుకున్న కీలక చర్య. గతంలో అమలు చేసిన 'అమ్మ ఒడి' పథకంతో పోలిస్తే, 'తల్లికి వందనం'లో రెండు ప్రధాన ప్రయోజనాలు ఉన్నాయి. ఈ పథకం ద్వారా కుటుంబంలో ఎంత మంది పిల్లలున్నా వారందరికీ ఆర్థిక సహాయం అందుతుంది. అదేవిధంగా ఎలాంటి కటింగ్స్ లేకుండా పూర్తిగా రూ.15,000లను తల్లి ఖాతాలో జమ చేస్తారు. ఈ పథకం రాష్ట్రంలో విద్యాభివృద్ధికి, పేద విద్యార్థుల ఉన్నత చదువులకు ఎంతగానో తోడ్పడుతుందని ఆశిస్తున్నారు. దరఖాస్తు ప్రక్రియకు సంబంధించిన పూర్తి వివరాలు త్వరలో విడుదల కానున్నాయి.

## విచారణకు హాజరైన కేసీఆర్

విచారణ అనంతరం కేసీఆర్ మీడియాతో మాట్లాడకుండానే వెళ్లిపోయారు. కారు డోరులో నిలబడి.. కార్యకర్తలకు, అభిమానులకు అభివాదం చేశారు. నేరుగా హైదరాదాద్ లోని బీఆర్కే భవన్ నుంచి ఎర్రవల్లి ఫామ్‌హౌజ్‌కు కేసీఆర్ పయనమయ్యారు.కోర్టు హాల్‌లో కేవలం ముగ్గురికే అనుమతిచ్చిన కమిషన్.. మాజీమంత్రులు, ఎమ్మెల్యేలను బయటకు పంపించారు. కోర్టు హాల్‌లో కేవలం ముగ్గురికి మాత్రమే అనుమతించింది. విచారణలో జస్టిస్ ఘోష్, కమిషన్ కార్యదర్శి మురళీధర్ కలిసి కేసీఆర్ ను ప్రశ్నించారు.కాగా.. బీఆర్కే భవన్‌లో విచారణకు హాజరైన రెండో మాజీ సీఎంగా కేసీఆర్ నిలిచారు. గతంలో జస్టిస్ శ్రీరాములు కమిషన్ ముందు దివంగత మాజీ సీఎం ఎన్టీఆర్ హాజరయ్యారు. మల్లెల బాజ్జీపై హత్యాయత్నం కేసులో విచారణను ఎదుర్కొన్నారు ఎన్టీఆర్.. మాజీ సీఎం హోదాలో ఎన్టీఆర్ తర్వాత... BRK భవన్‌లో న్యాయవిచారణ ఎదుర్కొన్న రెండో సీఎంగా కేసీఆర్ నిలిచారు. మొదట ఓపెన్ కోర్టులో కేసీఆర్ బహిరంగ విచారణ జరుగుతుందని అంతా భావించినా... ఆరోగ్యరీత్యా వన్ టు వన్ విచారణ కోరారు కేసీఆర్. ఆయన విజ్ఞప్తిని అంగీకరించిన జస్టిస్ ఘోష్ కమిషన్... కేసీఆర్‌తో పాటు లోపలికి 9 మందికి అనుమతించింది. అయితే, చివరగా హరీష్ రావు, ప్రశాంత్ రెడ్డి, పద్మా రావు గౌడ్, బండారి లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ మధుసూదనాచారి, ఎంపీ వద్దిరాజు రవిచంద్రలకు లోపలికి అనుమతించారు.ఇక, కాంగ్రెస్ సర్కార్‌పై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు BRS వర్కింగ్ ప్రెసిడెంట్ KTR.. కాళేశ్వరం తెలంగాణలో కాకుండా.. ఇంకెక్కడ కట్టినా కేసీఆర్‌కు అత్యున్నత పురస్కారం దక్కేదన్నారు కేటీఆర్. చిల్లర రాజకీయాలు చేసే పార్టీలు ఉన్నచోట కాకుండా, ఇంకెక్కడైనా కడితే.. గొప్ప గౌరవం దక్కేదన్నారు. తెలంగాణను కోటి ఎకరాల మాగాణిగా మార్చేందుకు ప్రయత్నించిన కేసీఆర్‌పై కాంగ్రెస్, బీజేపీలు రాజకీయకుట్రలు చేస్తున్నాయని ఆరోపించారు. కమిషన్ విచారణలో నిజాలన్నీ నిగ్గు తేలుతాయన్న కేటీఆర్.. ఈ పార్టీలకు ప్రజలకు తగిన బుద్ధి చెబుతాయని స్పష్టం చేశారు.మొత్తానికి కాళేశ్వరం కమిషన్ విచారణలో చివరి ఘట్టం ముగిసినట్టు కనిపిస్తోంది. ఇప్పటి వరకు 114 మందిని విచారించిన కమిషన్ 115వ వ్యక్తిగా కేసీఆర్‌ను ప్రశ్నించింది. ప్పటికే హరీష్ రావు, ఈటలను విచారించిన కమిషన్ .. కేసీఆర్‌ను కూడా విచారించడంతో... జస్టిస్ ఘోష్ కమిషన్ టాస్క్ కంప్లీట్ అయినట్టు తెలుస్తోంది. జులై నెలాఖరుతో గడువు ముగుస్తుండటంతో.. ఇక కమిషన్ కమిషన్ తుది నివేదిక ఇచ్చే అవకాశం ఉంది.కరెక్టుగా 11గంటలకు బీఆర్కే భవన్‌కు చేరుకున్నారు కేసీఆర్.. పదిగంటల తర్వాత ఎర్రవల్లి వ్యవసాయక్షేత్రం నుంచి బయల్దేరిని కేసీఆర్... భారీ కాన్వాయ్‌గా హైదరాబాద్ బయలు దేరగా, ఆయనకు మద్దతుగా గులాబీ దండు వెంట నడిచింది.

# మణిపూర్ లో మళ్లీ మంటలు

**ఈశాన్య రాష్ట్రం మణిపూర్ మళ్లీ మండుతోంది. మెయితీ తెగకు చెందిన అరంబాయ్ తెంగోల్ వర్గం కీలక నేత కానన్ సింగ్‌తో పాటుగా మరి కొందరిని శనివారంనాడు అరెస్టు చేయడంతో మరోసారి ఘర్షణలు మొదలయ్యాయి. కానన్ సింగ్‌కు మెయితీలలో గట్టి పట్టు ఉంది. అయితే మణిపూర్ హింసాకాండలో పాత్ర ఉందన్న ఆరోపణలతో ఆయనను అరెస్టు చేశారు.**



కానన్ సింగ్‌ను అరెస్టు చేసినందుకు నిరసనగా ఆందోళనకారులు ఆదివారం రోడ్లపైకి వచ్చి పెద్ద ఎత్తున ఆందోళనలకు దిగారు. నిషేధాజ్ఞలను సైతం లెక్కచేయకుండా ఆందోళనలు చేశారు. తమ నాయకుడిని విడుదల చేయాలంటూ కొందరు వంటిపై పెట్రోల్ పోసుకుని ఆత్మాహుతి చేసుకుంటామని బెదిరించారు. దీంతో ముందు జాగ్రత్త చర్యగా ఇంఫాల్ లోయలోని ఐదు జిల్లాల్లో ఇంటర్నెట్ సేవలను రద్దు చేశారు. కొన్ని చోట్ల కర్ఫ్యూను సైతం విధించారు.మరోవైపు మణిపూర్‌లో తాజా హింసాకాండపై కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఢిల్లీలో రెండు రోజులుగా అధికారులతో ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహిస్తున్నారు. కేంద్రం పిలుపు మేరకు మణిపూర్ మాజీ ముఖ్యమంత్రి బీరెన్ సింగ్ అమిత్‌షాతో చర్చలు జరపడం కోసం సోమవారం ఢిల్లీకి హుటాహుటిన బయలుదేరి వెళ్లారు. అయితే మణిపూర్ అల్లర్లు ఇప్పటికిప్పుడు మొదలైనవి కావు. గత రెండేళ్లుగా అక్కడ కుకీ గిరిజనులు, మైదాన ప్రాంతానికి చెందిన మెజారిటీ మెయితీల మధ్య ఘర్షణలు కొనసాగుతూనే ఉన్నాయి. ఈ అల్లర్లలో 260 మందికి పైగా మరణించారు. వేలాది మంది నిరాశ్రయులయ్యారు. వీరిలో చాలా మంది ఇప్పటికీ శరణార్థి శిబిరాల్లోనే తలదాచుకుని ఉన్నారు. కేంద్రం లోని బిజెపి ప్రభుత్వం సొంతపార్టీ ముఖ్యమంత్రి బీరేన్ సింగ్ ప్రభుత్వాన్ని రద్దు చేసి రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన విధించినా పరిస్థితులు కొలిక్కి రాలేదు.కేంద్ర హోం శాఖ మాజీ కార్యదర్శి అజయ్ కుమార్ భల్లాను గవర్నర్‌గా నియమించడంతో రాష్ట్రంలో శాంతి నెలకొంటుందని అందరూ భావించారు. గత ఫిబ్రవరిలో రాష్ట్రపతిపాలన అమలులోకి వచ్చాక రాష్ట్రం కాస్త శాంతించినట్లు కనిపించినా

**రానురాను పరిస్థితి చేయిదాటి పోతోందని భావించిన కేంద్రం చివరికి బీరెన్ సింగ్‌ను పదవినుంచి తప్పించినప్పటికీ రాష్ట్ర అసెంబ్లీని రద్దు చేయకుండా సుప్త చేతనావస్థలోనే ఉంచింది రాష్ట్రంలో మామూలు పరిస్థితులు ఏర్పడితే మళ్లీ బిజెపి ప్రభుత్వాన్ని గద్దెనెక్కించాలన్నది కేంద్రం ఉద్దేశంగా కనిపిస్తోంది.**

ఇప్పుడు మళ్లీ హింసాకాండ మొదలైంది. మైదాన ప్రాంతాలకు చెందిన మెజారిటీ మెయితీ తెగ తమకు కూడా గిరిజన హోదా కల్పించాలని గత కొన్నేళ్లుగా ఆందోళన చేస్తూ వస్తున్నారు. దీన్ని కొండ ప్రాంతాలకు చెందిన కుకీ తెగ తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. మెయితీలకు గిరిజన హోదా కల్పించినట్లయితే తమ ప్రాంతాలపై వారి ఆధిపత్యం మొదలవుతుందని, తమ ఉనికికే ప్రమాదం ఏర్పడుతుందనేది వారి భయం. అయితే మెయితీలకు గిరిజన హోదా కల్పించాలని రాష్ట్రప్రభుత్వానికి సిఫార్సు చేస్తూ 2023 మేలో మణిపూర్ హైకోర్టు తీర్పునివ్వడం అగ్నికి ఆజ్యం పోసినట్లయింది.ఒక్కసారిగా రాష్ట్రం అగ్నిగుండంగా మారింది. మెయితీ తెగకు చెందిన గ్రామాలపై కుకీలు దాడి చేయడం, కుకీలకు చెందిన మహిళలను మెయితీ వర్గం ప్రజలు చెరబట్టడం, పలువురు హత్యకు గురికావడంతో మణిపూర్ అంతటా ఉద్రిక్తత నెలకొంది.కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం తమ పార్టీకే చెందిన బీరెన్ సింగ్ ప్రభుత్వంపై ఎలాంటి చర్యలు తీసుకోకపోగా పరోక్షంగా ఆయనకు మద్దతుగా నిలిచింది. విపక్షాలన్నీ బీరెన్ సర్కార్‌ను తప్పించాలని డిమాండ్ చేసినా కేంద్రం పట్టించుకోలేదు. ఇంత జరుగుతున్నా ప్రధాని నరేంద్ర మోడీ ఒక్కసారి కూడా మణిపూర్‌లో పర్యటించి అక్కడి ప్రజలకు భరోసా కల్పించలేదు. పైగా ప్రతిపక్షాలకు చెందిన నేతలు మణిపూర్‌లో పర్యటించడానికి యత్నిస్తే అడ్డుకోవడానికి అన్ని రకాల ప్రయత్నించారు. అయితే రానురాను పరిస్థితి చేయిదాటి పోతోందని భావించిన కేంద్రం చివరికి బీరెన్ సింగ్‌ను పదవినుంచి తప్పించినప్పటికీ రాష్ట్ర అసెంబ్లీని రద్దు చేయకుండా సుప్త చేతనావస్థలోనే ఉంచింది రాష్ట్రంలో మామూలు పరిస్థితులు ఏర్పడితే మళ్లీ బిజెపి ప్రభుత్వాన్ని గద్దెనెక్కించాలన్నది కేంద్రం ఉద్దేశంగా కనిపిస్తోంది.

ఇటీవల మణిపూర్‌కు చెందిన పలువురు బిజెపి ఎంఎల్ఎలు ఢిల్లీలో అమిత్ షాను కలిసి రాష్ట్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి సిద్ధంగా ఉన్నామని చెప్పడమే దీనికి నిదర్శనం. మణిపూర్ ఉద్రిక్తతలను కేంద్రం ఇప్పటికీ శాంతిభద్రతల సమస్యగానే చూస్తుండడం విచారకరం. రాష్ట్రంలో రెండు బలమైన తెగల మధ్య కొనసాగుతున్న హింసాకాండకు శాశ్వతంగా ముగింపు పలికే దిశగా చర్యలు చేపట్టకపోవడం ఆశ్చర్యం కలిగిస్తుంది. కేంద్ర హోంశాఖ కార్యదర్శిగా పని చేసిన భల్లాకు రాష్ట్రంలోని పరిస్థితులపై స్పష్టమైన అవగాహన ఉంది.కూడా రాష్ట్రంలో శాంతిని నెలకొల్పే బాధ్యతను పూర్తిగా ఆయనకు అప్పజెప్పింది. అయితే గవర్నర్‌గా బాధ్యతలు స్వీకరించి నాలుగు నెలలు గడిచినప్పటికీ భల్లా ఇరువర్గాలతో శాంతి చర్చలకు ప్రయత్నం చేయకపోవడం ఆశ్చర్యకరం.మరోవైపు గత రెండేళ్ల కాలంలో దేశంలోని అన్ని రాష్ట్రాల్లో పర్యటించిన ప్రధాని మణిపూర్‌లో ఒక్కసారి కూడా పర్యటించకపోవడంపై రాజకీయ పార్టీలేకాక మేధా వివర్గాలు కూడా విమర్శలు గుప్పిస్తున్నాయి.

దేశానికి ప్రధానిగా అన్ని రాష్ట్రాల ప్రయోజనాలను కాపాడాల్సిన మోడీ సరిహద్దు రాష్ట్రమైన మణిపూర్‌ను మాత్రం ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నారనేది ఎవరికీ అంతుబట్టని విషయంగా మారింది. చిన్న రాష్ట్రమైనా సరిహద్దు రాష్ట్రంగా దీనికి ఎంతో ప్రాధాన్యత ఉంది. సుదీర్ఘ కాలం శాంతిభద్రతల సమస్య కారణంగా రాష్ట్రంలో అభివృద్ధి పూర్తిగా కుంటుపడింది. ప్రజలు సైతం అభద్రతా భావంతోనే రోజులు వెళ్లదీస్తున్నారు. ఈశాన్య రాష్ట్రాలన్నీ కూడా చాలా సున్నితమైనవని అందరికీ తెలిసిందే. ఈ దృష్టానైనా మణిపూర్ జాతుల సమస్యకు వీలైనంత త్వరలో ఓ శాశ్వత పరిష్కారాన్ని కనుగొనడం అత్యవసరం. ప్రపంచ స్థాయి నాయకుడిగా గుర్తింపు తెచ్చుకున్న ప్రధాని మోడీకి ఈ సమస్యను పరిష్కరించడం పెద్ద కష్టమేమీ కాదు. అందుకు కావలసింది సంకల్పమే. అది జరగనంత కాలం మణిపూర్ రావణకాష్ఠం లాగా రగులుతూనే ఉంటుంది.

# కేసీఆర్ వెంట్రుక కూడా పీకలేరు



**జయభేరి, హైదరాబాద్, జూన్ 11:** ళేశ్వరం లాంటి ప్రాజెక్టును వేరే దేశాల్లో కట్టిఉంటే గొప్పగా కీర్తించి సత్కారాలు చేసే వాళ్లను బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అభిప్రాయపడ్డారు. కానీ కుసంస్కారం, కుళ్లు రాజకీయాలు ఉన్న భారత్‌లో ఇలాంటివి ఆశించడం అత్యాశే అవుతుందన్నారు. కేసీఆర్‌ను ఎలాగైనా ఇరికించాలన్న కుట్రతో బీజేపీ, కాంగ్రెస్ కలిసి ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపించారు. అందులో భాగంగా 45 లక్షల ఎకరాలకు నీళ్లు ఇచ్చే ప్రాజెక్టును ఇలా బద్నా చేసేందుకు కుయక్తులు పన్నారని అన్నారు. రెండు రోజుల క్రితం హరీష్‌రావు ఇచ్చిన ప్రజంటేషన్ చూసి ఉంటే కచ్చితంగా కాళేశ్వరం ప్రాజెక్టుపై పూర్తి అవగాహన వచ్చేది అని అన్నారు కేటీఆర్. ఉన్న అనుమానాలు, అపోహలను క్లియర్ చేసేలా ఆ ప్రజంటేషన్ ఉందని పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టును కేబినెట్ ఆమోదంతో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిందని గుర్తు చేశారు.

ఒక ప్రాజెక్టు కట్టాలని, ఎంత డబ్బులు పెట్టానలే, ఎన్ని ఎకరాలకు నీళ్లు ఇవ్వాలనే విషయాలు గురించి ఆలోచించి ప్రభుత్వాలు విధానపరమైన నిర్ణయాలు తీసుకుంటాయని అన్నారు. ప్రభుత్వాలు తీసుకున్న నిర్ణయాలను అమలు పరచాల్సింది ప్రభుత్వ యంత్రాంగమని తెలిపారు. ఇందులో దాచడానికి దాపరికం ఏం లేదన్నారు. ఈ దేశంలో మాత్రం ఇదిగో పులి అంటే అదిగో తోక అన్నట్టు మారిపోయిందన్నారు కేటీఆర్. మేడిగడ్డపై ఏదో జరిగిందని ఓ నాయకుడు అంటే అవును జరిగిపోయిందని మరో వ్యక్తి మాట్లాడుతున్నారన్నారు.

రాజకీయ ప్రయోజనాలు ఎక్కువైపోయి బీజేపీ, కాంగ్రెస్ ఒకరినొకరు కాపాడుకునే పనిలో ఉన్నారని ఆరోపించారు. కాళేశ్వరం వల్ల జరిగిన మంచి ప్రజలకు తెలుసన్నారు కేటీఆర్. ఎంత విస్తీర్ణంలో వ్యవసాయం జరిగిందో లెక్కలు చెబుతున్నాయని పేర్కొన్నారు. ఎంత దిగుబడి వచ్చిందో కూడా ప్రజలకు బాగా తెలుసు అన్నారు. ఇదంతా మంత్రివర్గ నిర్ణయమని ఈటల రాజేందర్ కూడా చెప్పారని గుర్తు చేశారు. ఈ నిర్ణయంలో ప్రతి మంత్రి భాగమై ఉన్నారని పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టు నిర్మాణంలో ఎలాంటి అక్రమాలు జరగలేదని స్పష్టం చేశారు. ఇంత ప్రాజెక్టును అత్యంత వేగంగా పూర్తి చేసిన వ్యక్తిగా కేసీఆర్‌కు వేరే దేశాల్లో అయితే పురస్కారం ఇచ్చే వాళ్లు అని అన్నారు కేటీఆర్. భారత దేశంలో ఈ మధ్య నాలుగేళ్ల కాలంలో ఇలాంటి ప్రాజెక్టును పూర్తి చేసిన ప్రాజెక్టు ఆసాధ్యమన్నారు. నర్మదా, బాక్రానంగల్, నాగార్జున సాగర్ లాంటి ప్రాజెక్టులు దశాబ్ధాలు కట్టారని గుర్తు చేశారు.

కానీ అద్భుతం చేసిన కేసీఆర్‌కు కమిషన్లు, నోటీసులు, విచారణ పేరుతో వేధింపులు లభిస్తున్నాయని అన్నారు. రేవంత్ రెడ్డి తనకు పిల్లను ఇచ్చిన మామ దగ్గర కూర్చొని నేర్చుకుంటే మంచిదన్నారు కేటీఆర్. ఐదు నిమిషాలు కూర్చొని బుద్ధీ జ్ఞానం తెచ్చుకుంటే బెటర్ అన్నారు. 94వేల కోట్ల ఖర్చుతో నిర్మించిన ప్రాజెక్టులో లక్ష కోట్ల అవినీతి అని తెలివితక్కువోడే అంటారనే మాటలు గుర్తు చేశారు. ఆ తెలివి తక్కువ వ్యక్తి రేవంత్ రెడ్డి అన్నారు. వంద కంపోనెట్స్ ఈ ప్రాజెక్టులో ఉంటే కేవలం మేడిగడ్డ వద్ద జరిగిన రెండు పిల్లర్లు పగుళ్లు వచ్చిందన్నారు. ఇది కూడా కాంగ్రెస్ నాయకుల ఏదో చిల్లర పని చేసి ఉంటారని సంచలన ఆరోపణలు చేశారు. ఇలాంటి వాటికి భయపడేది లేదన్నారు కేటీఆర్. కచ్చితంగా న్యాయం జరుగుతుందని నమ్ముతున్నట్టు వెల్లడించారు. రేపు ప్రజాకోర్టుల్లో ఈ పార్టీలకు శిక్ష పడుతుందని చెప్పుకొచ్చారు. రేవంత్ రెడ్డి లాంటి చిల్లరగాడి వల్ల తమకు ఎలాంటి నష్టం లేదని అన్నారు. కేసీఆర్ వెంట్రుక కడా పీకలేరని ఘాటుగా మాట్లాడారు. రేవంత్ గురువునే రాష్ట్రం నుంచి తరిమేసిన చరిత్ర కేసీఆర్‌ది అని చంద్రబాబు అంశాన్ని ప్రస్తావించారు. కచ్చితంగా రేవంత్ రెడ్డికి అలాంటి గతే పడుతుందని హెచ్చరించారు.

# రిటైర్మెంట్ బెనిఫిట్స్ వెంటనే ఇవ్వాలి

- ఆర్టీసీ రిటైర్డ్ సీనియర్ సిటిజన్స్ ఫోరం డిమాండ్

**జయభేరి, మేడ్చల్ జిల్లా:**



ఆర్టీసీ ఉద్యోగులకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ వెంటనే ఇవ్వాలని, 36 నెలల లీవ్ ఎన్కాష్మెంట్, ఐదు నెలల గ్రాట్యూవిటీ ఇవ్వాలని ఆర్టీసీ రిటైర్డ్ ఎంప్లాయిస్, సీనియర్ సిటిజన్స్ ఫోరం డిమాండ్ చేసింది. రాంనగర్ లోని లలిత కమిటీ హాల్లో ఆర్టీసీ రిటైర్డ్ ఎంప్లాయిస్, సీనియర్ సిటిజన్స్ ఫోరం తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో రిటైర్ అయిన ఆర్టీసీ ఉద్యోగుల రాష్ట్రస్థాయి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా నూతన కమిటీని ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా బి సుధాకర్, అధ్యక్షులుగా ఎంవి కృష్ణ, ప్రధాన కార్యదర్శి కె.నాగేశ్వరరావు ఎన్నికయ్యారు. అనంతరం నాగేశ్వరరావు మాట్లాడుతూ రిటైర్డ్ అయిన ఉద్యోగులను బాధించకుండా ప్రభుత్వం యాజమాన్యం వెంటనే 2017 నుండి నేటి వరకు బెనిఫిట్స్ ఫే స్కేల్ వ్వాలని డిమాండ్ చేశారు. వృద్ధాప్యం లోకి వచ్చి అనేక అనారోగ్య సమస్యలతో ఇబ్బంది పడుతున్నామని యాజమాన్యం ప్రభుత్వం మమ్మల్ని ఇబ్బంది పెట్టకుండా నగదు రహిత వైద్యం అందించి, హెల్త్ కార్డులు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. రిటైర్మెంట్ అయిన వెంటనే సెటిల్మెంట్ చేసే నగదును ఇవ్వకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. హయ్యర్ పెన్షన్ కోసం రిజెక్ట్ చేసిన అప్లికేషన్లను తిరిగి పరిశీలించి హయ్యర్ పెన్షన్ కాంక్షన్ చేయాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం వేసిన మినిమం పెన్షన్ కమిటీల ప్రకారం పెన్షన్ రివైజ్ చేయాలని, రిటైర్మెంట్ డబ్బులు, సిసిఎస్, పీఎఫ్ డబ్బులు ఇవ్వాలని విజ్ఞప్తి వేశారు. వృద్ధాప్యంలో ఉండి కూడా రాష్ట్ర వ్యాప్తంగా నిరసన తెలుపుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ రిటైర్డ్ ఉద్యోగులు భారీగా పాల్గొన్నారు.

మొదటిపేజీ తరువాయి

## హైడ్రా చేతుల్లోకి గ్రేటర్

అయితే ఇప్పటికే వర్షాలు పడుతుండటంతో మాన్‌సూన్ యాక్షన్ ప్లాన్ సరిగా లేక లోతట్టు ప్రాంత ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్న పరిస్థితి. వాస్తవానికి ప్రతి ఏటా మే చివరి వారం నాటికల్లా మాన్‌సూన్ యాక్షన్ ప్లాన్ అమలుకు పూర్తి స్థాయిలో సిద్ధం చేయాలి. ఏరియాల వారీగా 140 బృందాలు, ప్రత్యేక వాహనాలు, స్టాటిక్ లేబర్స్, మినీ మొబైల్ మాన్‌సూన్ ఎమర్జెన్సీ టీమ్‌లను ఏర్పాటు చేసి వరద నీరు సాఫీగా వెళ్లేలా చర్యలు తీసుకోవాల్సి ఉంటుంది. ఇందుకోసం ఇప్పటికే టెండర్లు పిలవాల్సిన అధికారులు ఆలస్యం చేశారు. లేటెస్ట్‌గా మాన్‌సూన్ బాధ్యతలను హైడ్రాకు అప్పగించడం, టెండర్ ద్వారా ఈ పనులు చేపట్టడంతో, తక్కువ సమయంలో ఇతర శాఖల సమన్వయం ఎంతవరకు సాధ్యమవుతుందో హైడ్రాకు సవాల్‌గా మారిందన్న చర్చ జరుగుతున్నది. జీహెచ్ ఎంసీ లోని ఒక కార్పొరేటర్ వార్డ్ పరిధిలో ఉండే వర్షాకాలం ఎమర్జెన్సీ టీమును వర్క్ ఇన్స్పెక్టర్ నుంచి మొదలు పెడితే జోనల్ కమిషనర్ వరకు ఆరుగురు ప్రత్యక్షంగా పర్యవేక్షిస్తుంటారు. క్షేత్రస్థాయిలో ఉండే వర్క్ ఇన్స్పెక్టర్, ఏఈ, డీఈ, ఈఈ వంటి అధికారులందరూ డిప్యూటీ కమిషనర్, జోనల్ కమిషనర్ పర్యవేక్షణలో పనిచేస్తారు. ఇప్పుడు హైడ్రాకు ఇంతస్థాయిలో వార్డు, సర్కిల్, జోనల్ వారీగా సిబ్బంది లేరు. అక్రమ నిర్మాణాలు, చెరువులు, నాళాల కబ్జాల ఫిర్యాదులను పరిశీలించి వాటిపై చర్యలు తీసుకోవడానికే హైడ్రాకు ఉన్న సిబ్బంది సరిపోవటం లేదు. మాన్‌సూన్ టీమ్‌ల నిర్వహణ కోసం బాధ్యత హైడ్రాదే అయినా..వాళ్లు కూడా జీహెచ్ ఎంసీ సపోర్ట్ తీసుకోవాల్సిందే. హైడ్రా ఆర్డర్‌స్‌ను జీహెచ్ ఎంసీ సిబ్బంది సరిగ్గా అమలు చేస్తే ఇబ్బంది ఉండదు. కోఆర్డినేషన్ మిస్ అయితే జనాలకు ఇబ్బందులు తప్పవు. మాన్ సూన్ సిబ్బంది హైడ్రా కమిషనర్ చెప్పినట్టు వినాలంటూ ఆదేశాలు వస్తే బల్దియాకు హైడ్రా కమిషనర్ షాడో బాస్‌గా వ్యవహరించే పరిస్థితిలు కనిపిస్తున్నాయి. ఇదే జరిగితే స్వతంత్రంగా వ్యవహరించాల్సిన నెమ్మదిగా హైడ్రా చేతుల్లోకి వెళ్తుందా అన్నా డౌట్స్ వ్యక్తం అవుతున్నాయి. ఇప్పటికే జీహెచ్ ఎంసీ పరిధిలో ఉన్న ఎన్‌ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్, డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ డీఆర్ ఎఫ్ హైడ్రా చేతుల్లోకి వెళ్లిపోయింది. జీహెచ్ ఎంసీ నుంచి జీతాలు తీసుకుంటూ హైడ్రాలో పనిచేస్తున్నారు. వర్షం దంచికొడితే కాలనీలు, బస్తీలు నీటిలో మునిగిపోతున్నాయి. గంటల తరబడి వరద రోడ్లపై పారుతుంది. ఇలాంటి సందర్భాల్లో హైడ్రా, జీహెచ్ ఎంసీ ఏ విధంగా కోఆర్డినేట్ చేసుకుంటాయనేది ప్రశ్నార్థకంగా మారింది. ఎమర్జెన్సీ పరిస్థితుల్లో హైడ్రా కమిషనర్ నేరుగాజీహెచ్ ఎంసీ అధికారులందరికీ బాస్‌గా వ్యవహరిస్తే తప్ప పనుల్లో వేగం పెరగదు. జీహెచ్ ఎంసీ కమిషనర్, జోనల్ కమిషన్, డిప్యూటీ కమిషన్ ఉండగా అదేలా సాధ్య పడుతుందనేదే డిస్కషన్ పాయింట్. ప్రభుత్వం ఆదేశిస్తే బల్దియాకు హైడ్రా కమిషనర్ ఇంకో బాస్‌గా ఉండటం పక్కా. మాన్సూన్ ఎమర్జెన్సీ వాహనాల టెండర్ ప్రక్రియలోజీహెచ్ ఎంసి అధికారుల కక్కుర్తే హైడ్రా సూపర్ పవర్‌గా మారేందుకు కారణమైందనే టాక్ నడుస్తోంది. బల్దియాకు చెందిన ఒక్కొక్క అంశాన్ని హైడ్రాకు కట్టబెడుతూ..ఓఆర్ఆర్ వరకు ఉన్న లోకల్ బాడీలన్నీ హైడ్రా సూపర్ పవర్ కిందకు తీసుకెళ్తుందా అనేది ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది.

## మస్క్ కు పుతిన్ పిలుపు

నుంచి మస్క్‌కు ఊహించని ఆఫర్ వచ్చింది. రష్యాకు చెందిన స్టేట్ డూమా ఫెడరేషన్ కమిటీ ఛైర్మన్ దిమిత్రి నోవికోవ్, మస్క్‌కు రాజకీయ శరణార్థిగా ఆశ్రయం కల్పించేందుకు రష్యా సిద్ధంగా ఉందని ప్రకటించారు. ఎడ్వర్డ్ స్నోడెన్‌కు రష్యా ఆశ్రయం కల్పించిన విధంగానే మస్క్‌కు కూడా అవకాశం ఇవ్వవచ్చని ఆయన సూచించారు. అయితే, మస్క్‌కు రాజకీయ శరణార్థిగా ఉండాల్సిన అవసరం లేదని, అతను తనదైన రాజకీయ వ్యూహంతో ముందుకెళ్తున్నాడని నోవికోవ్ అభిప్రాయపడ్డారు. ఈ ప్రతిపాదన మస్క్ రాజకీయ భవిష్యత్తుపై అంతర్జాతీయ చర్చను రేకెత్తించింది. ట్రంప్‌తో విభేదాల నేపథ్యంలో మస్క్ కొత్త రాజకీయ పార్టీ ఏర్పాటు గురించి ఆలోచిస్తున్నట్లు సూచనలు ఇచ్చారు. ఎక్స్ ప్లాట్‌ఫామ్‌లో తన ఫాలోవర్లను ఉద్దేశించి, 80 శాతం అమెరికన్లకు ప్రాతినిధ్యం వహించే కొత్త రాజకీయ పార్టీ స్థాపనకు ఇది సరైన సమయమా అని ప్రశ్నించారు. ఈ వ్యాఖ్యలు అమెరికా రాజకీయ వ్యవస్థలో మస్క్ ప్రభావాన్ని మరింత పెంచే అవకాశం ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు. అదే సమయంలో, డెమోక్రట్లు తిరిగి అధికారంలోకి రావడాన్ని మస్క్ కోరుకోవడం లేదని దిమిత్రి నోవికోవ్ అభిప్రాయపడ్డారు, ఇది మస్క్ రాజకీయ ధోరణిని సూచిస్తుంది. ట్రంప్-మస్క్ వివాదంపై రష్యా క్రెమ్లిన్ ప్రతినిధి దిమిత్రి పెస్కోవ్ జోక్యం చేసుకోవడానికి నిరాకరించారు. ఈ సమస్యను అమెరికా అంతర్గత వ్యవహారంగా పేర్కొంటూ, దీనిని ట్రంప్ స్వయంగా పరిష్కరించుకుంటారని ఆయన అభిప్రాయపడ్డారు. రష్యా ఈ విషయంలో తటస్థ వైఖరిని కొనసాగిస్తున్నప్పటికీ, మస్క్‌కు రాజకీయ ఆశ్రయం కల్పించే ప్రతిపాదన అంతర్జాతీయ రాజకీయాల్లో ఆసక్తికరమైన చర్చకు దారితీసింది. ఎలాన్ మస్క్‌కు రష్యా రాజకీయ ఆశ్రయం ప్రతిపాదించడం ఒక వైపు ఆశ్చర్యకరమైన పరిణామం కాగా, మరోవైపు ట్రంప్‌తో అతని విభేదాల కారణంగా ఆశ్రయం కల్పించడం రాజకీయ ఒత్తిడి వల్లనే జరిగినట్లు తెలుస్తోంది. మస్క్ రాజకీయ ఆలోచనలు, కొత్త పార్టీ ఏర్పాటు గురించిన ప్రస్తావన అతని రాజకీయ ఆసక్తిని సూచిస్తున్నాయి. అయితే, రష్యా ప్రతిపాదనను మస్క్ స్వీకరించే అవకాశం తక్కువగా కనిపిస్తున్నప్పటికీ, ఈ ఆఫర్ అతని అంతర్జాతీయ ప్రభావాన్ని హైలైట్ చేస్తుంది. ఈ ఘటనలు మస్క్ రాజకీయ, వ్యాపార జీవితంలో కీలకమైన మలుపును సూచిస్తున్నాయి, అలాగే అమెరికా రాజకీయ వ్యవస్థలో అతని పాత్రను మరింత బలపరుస్తున్నాయి.

# భూ భారతితో రెవెన్యూ సమస్యల పరిష్కారం

**జయభేరి, ఘట్కేసర్ :**



ఘట్కేసర్ మున్సిపల్ మార్పల్లిగూడెంలో ఏర్పాటు చేసిన భూ భారతి రెవిన్యూ సదస్సులో పాల్గొన్న ఘట్కేసర్ మున్సిపల్ మాజీ ఛైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్, MRO రజిని. ఈ సందర్భంగా మాజీ ఛైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్ ముందుగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ధన్యవాదలు తెలుపుతూ.. తెలంగాణ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన భూ భారతి కార్యక్రమం ద్వారా గ్రామాలకు రెవెన్యూ అధికారులు వెళ్లి భూమి సంబంధిత సమస్యలను పరిష్కరిస్తున్నారు. భూ సమస్యలు ఉంటే సంబంధిత ఫారం నింపి అధికారులకు అందజేయాలని రైతులకు సూచించారు. భూ భారతితో రెవెన్యూ సమస్యల పరిష్కారం దిశగా నడుస్తుందని, రెవెన్యూ వ్యవస్థే గ్రామాలకు వెళ్లి భూ సమస్యలు పరిష్కరిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ కడుపొల్ల మల్లేష్, డీసీసీ కార్యదర్శి ఉల్లి ఆంజనేయులు, ఉపాధ్యక్షుడు నాగరాజు, sc సెల్ అధ్యక్షుడు శ్రీనివాస్, అధికారులు, రైతులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల నమ్మకమే మా బలం.. అభివృద్ధే మా ధ్యేయం

- ప్రతినిత్యం అభివృద్ధి దిశగా కొనసాగుతాం
- GHMC డిప్యూటీ ఫ్లోర్ లీడర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి

**జయభేరి, హయత్ నగర్ :**



మన్సూరాబాద్ డివిజన్ హయత్ నగర్ లోని పవనగిరి కాలనీలో, C.S.R కాలనీ నుండి B.M.S యాదవ్ కాలనీ వరకు సుమారు రూ:26.20 లక్షల వ్యయంతో నూతన సీ.సీ రోడ్డు పనులను వివిధ కాలనీ సంక్షేమ సభ్యులతో కలిసి జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్, స్థానిక కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. దాదాపు సంవత్సర కాలం నుండి టెండర్ అయ్యాక పెండింగ్ లో ఉన్న పనులు ఒక్కొక్కటిగా ప్రారంభించుకుంటున్నామని. అదేవిధంగా C.S.R కాలనీ నుండి B.M.S యాదవ్ కాలనీ, లక్ష్మీ నగర్ కాలనీ, గాయత్రి నగర్ కాలనీ, వీరన్న గుట్ట కాలనీకి సులభంగా వెళ్లే మార్గంగా ఉండే సి.సి రోడ్డును తొందరలోనే ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తున్నామని తెలియజేసుకుంటూ, అధికారులకు సరైన లెవెల్స్ పాటించి రోడ్డు నిర్మించాలని, సరైన నాణ్యత ప్రమాణాలు పాటించి రోడ్డును నిర్మించాలని గుత్తేదారులుకు తెలిపారు. ఈ కార్యక్రమంలో సాయిల్ గౌడ్, హరినాథ్, హరిప్రసాద్, కృష్ణ గౌడ్, గుట్ట రాజేందర్ రెడ్డి, శ్రీనివాస్ యాదవ్, సంజీవరెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, నరసింహుడు, నరేష్, భాస్కర్ యాదవ్, నాయక్, యాదగిరి, శ్రీనివాసరెడ్డి, శ్రీకాంత్ యాదవ్, బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రొఫెసర్ జయశంకర్ "బడిబాట"

- కొత్తపేట డివిజన్ కార్పొరేటర్ నాయకోటి పవన్ కుమార్

**జయభేరి, ఎల్బీనగర్ :**




మోహన్ నగర్ మండలప్రజా పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆంజనేయులు ఆధ్వర్యంలో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా ఉప్పల్ మండల పరిధిలోని మోహన్ నగర్ విలేజ్ లో బడిబాటను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కొత్తపేట్ డివిజన్ కార్పొరేటర్ నాయకోటి పవన్ కుమార్ పాఠశాల ఉపాధ్యాయులతో ఇంటింటికి తిరుగుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలను విద్యార్థుల తల్లిదండ్రులకు వివరిస్తూ.. ప్రభుత్వ పాఠశాలలో తమ పిల్లలను చేర్పించాలని చెప్పడం జరిగింది. ప్రైవేటు పాఠశాలలో కాకుండా ప్రభుత్వ పాఠశాలల్లోనే తమ పిల్లలను చేర్పించాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలో అర్హత కలిగిన, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు ఉంటారని.. ఉచితంగా పాఠ్యపుస్తకాలతోపాటు, రెండు జతల యూనిఫామ్స్, నోట్ బుక్స్ ఇవ్వడం జరుగుతుందని ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులకు వివరించారు. అలాగే ప్రభుత్వ స్కూళ్లలో సన్నబియ్యంతో రుచికరమైన మధ్యాహ్న భోజనాన్ని అందించడం జరుగుతుందన్నారు. విద్యార్థులకు ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య, మెరుగైన సౌకర్యాలు ఉంటాయన్నారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ మండల విద్యాధికారి రామారావు, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ఛైర్మన్ విజయ లక్ష్మి, బస్తీ వాసులు మేకల సత్యనారాయణ, ఉపేందర్ సింగ్, కొత్తపేట డివిజన్ బిజెపి అధ్యక్షులు మంచి రాజేష్, నాయకులు సుందర్ నారాయణ, మహేందర్ యాదవ్, నర్సింగ్ తదితరులు పాల్గొన్నారు.





## హోటల్ నక్షత్ర ను ప్రారంభించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి

**జయభేరి, ఉప్పల్ :**

మల్లాపూర్ డివిజన్ పరిధి లోని గ్రీన్ హిల్స్ కాలనీ నందు నూతనంగా ఏర్పాటు చేసిన హోటల్ నక్షత్ర ప్రారంభోత్సవంనకు ముఖ్య అతిథిగా హాజరై స్థానిక కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి తో కలసి ప్రారంభించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి. ఈ సందర్భగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు వ్యాపార రంగంలో రాణించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో BRS పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని సూచన

- ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా పౌర సరఫరాల శాఖ మేనేజర్ సుగుణబాయి



**జయభేరి, శామీర్ పేట్, జూన్ 11 :**

శామీర్ పేటలో ప్రభుత్వం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని జిల్లా పౌరసరఫరాల శాఖ మేనేజర్ సుగుణబాయి ఆకస్మికంగా తనిఖీ చేశారు . అనంతరం కొనుగోలు కేంద్రంలోని రికార్డులు పరిశీలించారు. కొనుగోలు కేంద్రాలకు రైతులు తీసుకువచ్చే ధాన్యాన్ని వేగవంతంగా కొనుగోలు జరిగేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అదేవిధంగా వడ్లుదింపు కొనుగోలు సమయంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని సూచించారు. ఇక ధాన్యం కొనుగోలు జరిపిన తర్వాత రైతుల వివరాలను ఆన్ లైన్ లో నమోదు చేయాలని దాన్యం కొనుగోలు ఇంచార్జ్ ను ఆదేశించారు. అంతకు ముందు హనుమాన్ రైస్ మిల్ ను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఆమె, రైస్ మిల్లో దాన్యం దిగుమతి రికార్డులు పరిశీలించి మిల్లర్ కి పలు సలహాలు, సూచనలు అందించారు. ధాన్యం వచ్చిన వెంటనే దిగుమతి చేయాలని ఆదేశించారు. ఇక రైతులు ధాన్యం అమ్మిన 48 గంటలలో నేరుగా వారి ఖాతాలో డబ్బులు జమ చేస్తామని ఆమె పేర్కొన్నారు.



## భాజపా తోనే అభివృద్ధి సాధ్యం


- బీజేపీ మండల అధ్యక్షుడు బోలిపల్లి తిరుపతిరెడ్డి



**జయభేరి, గజ్వేల్, జూన్ 11 :**

బిజెపి ప్రభుత్వం అధికారంలో ఉండి 11 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవంలో భాగంగా నరేంద్ర మోదీ చిత్రపటానికి వర్గల్ మండలం నాచారం గ్రామంలో బూత్ అధ్యక్షులు సంగం శ్రీనివాస్, కలకుంట్ల రమేష్ అధ్వర్యంలో పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా మండల అధ్యక్షులు బొల్లిపల్లి తిరుపతి రెడ్డీ, ఉపాధ్యక్షులు బండ్ల రవీందర్ ,జంగం యాదగిరి బీజేవైఎం జిల్లా కార్యదర్శి బబ్బూరి రవీందర్ సీనియర్ నాయకులు శీలం నర్సింలు ఇసురి యాదగిరి కట్టే రమేష్ పర్స యాదగిరి శీలం నాగరాజు బండ్ల వినయ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు బొల్లిపల్లి తిరుపతి రెడ్డి మాట్లాడుతూ ఈ 11 సంవత్సరాల కాలం లో ఎన్నో కొత్త పథకాలు,"సబ్ కా సాత్ సబ్ కా వికాస్ " సబ్ కా ప్రయత్న, సబ్ కా విశ్వాస్ "అనే మంత్రంతో కేంద్ర ప్రభుత్వ పథకాలు అభివృద్ధి పనులు ఆశయాలు ప్రతి గ్రామంలో బూత్ అధ్యక్షులు ప్రజల్లోకి తీసుకెళ్లాలని ప్రతి పౌరుడిని అభివృద్ధి బాటలోకి తీసుకు రావాలి అన్నారు. మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్ రావు స్ఫూర్తి తో ఆయన బాటలో జిల్లా అధ్యక్షులు బైరిశంకర్ ఆధ్వర్యంలో ఇంకా మరేన్నో కార్యక్రమాలు చేస్తాం అని తెలియజేశారు.

## విద్యార్థికి పుస్తకాలు అందజేత



**జయభేరి, గజ్వేల్, జూన్ 11 :**

ఇంటర్ మొదటి సంవత్సరం ఫలితాల్లో రాష్ట్ర స్థాయి రెండో ర్యాంక్ సాధించిన గజ్వేల్ కి చెందిన అరవింద అనే విద్యార్థికి పై చదువుల నిమిత్తం 8 వేల రూపాయల విలువైన పుస్తకాలు మనం ఫౌండేషన్ ఆధ్వర్యం లో అందించడం జరిగింది. ఈ కార్యక్రమం లో ఫౌండేషన్ అధ్యక్షులు గొడుగు స్వామి, ప్రధాన కార్యదర్శి కనకయ్య, కోశాధికారి ఆంజనేయులు పాల్గొన్నారు.



## అమ్మబాట.. అంగన్ వాడీ బాట

■ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ కౌన్సిలర్ హంస కృష్ణగౌడ్

**జయభేరి, మేడ్చల్ :**

తల్లి ఒడిని విడిచిన చిన్నారులందరికి అంగన్ వాడి కేంద్రాలు వారి ఎదుగుదలకు ఎంతో తోడ్పాటును అందిస్తున్నామని గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్ సముద్రాల హంస కృష్ణగౌడ్ అన్నారు. బుధవారం అంగన్ వాడీ కేంద్రాలను మరింత బలోపేతం చేసేందుకు రాష్ట్ర మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ చేపట్టిన అమ్మమాట అంగన్ వాడి బాట కార్యక్రమంలో సముద్రాల హంస పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మూడేండ్లకు పైబడిన చిన్నారులందరినీ అంగన్‌వాడీ కేంద్రాలకు పంపించాలన్నారు. అంగన్ వాడి కేంద్రాల ద్వారా చిన్నారులకు, గర్భిణీలకు, బాలింతలకు పౌష్టికాహారం అందించడం జరుగుతుందని ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలు అర్హులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో లతా, సుధా తదితరులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల రీ సర్వే



**జయభేరి, తుర్కపల్లి, జూన్ 11 :**

తుర్కపల్లి మండలం వాసాలమర్రి గ్రామంలో గజిటెడ్ అధికారులతో రెండవ రోజు బుధవారం ఇందిరమ్మ ఇండ్ల రీ సర్వేను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీవో కృష్ణారెడ్డి మాట్లాడుతూ వాసాలమర్రి గ్రామంలో ప్రజా పాలనలో ఇందిరమ్మ ఇండ్ల కోసం వచ్చిన దరఖాస్తులను అన్నిటిని పారదర్శకంగా గెజిటెడ్ అధికారులు రీ సర్వేను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లను అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ జి. దేశ్యా నాయక్, ఎంపీడీవో వెంకటేశ్వర్లు, భువనగిరి ఎంపీఓ దినకర్ ,గుండాల ఎంపిఓ సలీం, రాజాపేట ఎంపీఓ ఆవుల కిషన్ , మోత్కూర్ ఎంపీఓ జనార్దన్ రెడ్డి, అడ్డగూడూరు ఎంపీఓ హేమలత, ఆలేరు ఎంపీఓ అనురాధ, మోట కొండూరు ఎంపీఓ చంద్రశేఖర్, బొమ్మలరామారం సూపరింటెండెంట్ జ్ఞాన ప్రకాశ్ రెడ్డి, ఆత్మకూర్ సూపరింటెండెంట్ లోకేశ్వర్ రెడ్డి, బీబీనగర్ సూపరింటెండెంట్ హరి శివకుమార్,పంచాయతీ కార్యదర్శులు శైలజ, రమాదేవి, అనురాధ, సుప్రజ, స్వరూప, రోజా జ్యోతి, సాయి ,నవీన్, వెంకటేష్ ,మణి ప్రసాద్, బాలరాజు, సందీప్ రెడ్డి, రామ్ చందర్ చంద్రమౌళి, నరసింహ, రామ్ నాయక్, అరుణ్, కారోబార్ పలుగుల ప్రశాంతి పాల్గొన్నారు.

## సాగునీటి యజమాన్య పద్ధతులను పాటించాలి



**జయభేరి, తుర్కపల్లి, జూన్ 11 :**

సాగునీటి యజమాన్య పద్ధతులను పాటించి రైతులు అధిక దిగుబడులు పొందాలని ఏవో శ్రీ ఉమా అన్నారు. బుధవారం తుర్కపల్లి మండలం వేల్పుపల్లి గ్రామంలో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం ప్రతిష్టాత్మకంగా తెలంగాణ వ్యవసాయ శాఖ సహకారంతో నిర్వహిస్తున్న రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ యూరియాను తగినంత వాడుకోవాలని, పంట మార్పిడి చేసుకోవాలని ,రసీదులను భద్రపరుచుకోవాలని ,చెట్లను పెంచుకొని పర్యావరణాన్ని కాపాడుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రత్యేక అధికారి రామారావు, శాస్త్రవేత్తలు చైతన్య, రమ్య ,ఏజీవో జెస్సి, రైతులు సత్తయ్య, శ్రీనివాసులు, రాజాలు, జంగయ్య, లక్ష్మయ్య, పాల్గొన్నారు.

## నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు



**జయభేరి, తుర్కపల్లి, జూన్ 11 :**

నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని ఆలేరు ఏ డి ఏ పద్మావతి అన్నారు. బుధవారం తుర్కపల్లి మండల కేంద్రంతో పాటు మాదాపూర్ గ్రామంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో విత్తన విక్రయ కేంద్రాలను, డీలర్ కేంద్రాలను తనిఖీ చేశారు. విక్రయ రిజిస్టర్ లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారిని శ్రీ ఉమా, మోత్కూర్ ఏఎస్ఐ శ్రీరాములు, సిబ్బంది పాల్గొన్నారు.

# పీర్జాదిగూడ ప్రజలకు తప్పనున్న వరద తిప్పలు

- కాంగ్రెస్ నేతల చొరవతో ఎస్ ఎన్ డి పి పనులు పున:ప్రారంభం
- ఫలించిన పీర్జాదిగూడ కాంగ్రెస్ నేతల కృషి
- మాట నిలబెట్టుకున్న రేవంత్ రెడ్డి సర్కార్
- యుద్ధ ప్రాతిపదికన ఎస్ ఎన్ డి పి పనులు పూర్తి చేసేందుకు చర్యలు
- పీర్జాదిగూడలో ఘనంగా ఇందిరమ్మ ఇండ్ల భూమి పూజ
- ఎన్నికలలో ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేరుస్తుంది
- పీర్జాదిగూడ ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలిపిన తుంగతుర్తి రవి




**జయభేరి, మేడిపల్లి :**

వర్షాకాలం వచ్చిందంటే వరద నీటితో సహవాసం చేస్తూ బిక్కుబిక్కున గడిపే పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ ప్రజల వరద కష్టాలు అతి త్వరలో శాశ్వతంగా తీరనున్నాయి. బోడుప్పల్, పీర్జాదిగూడ కార్పొరేషన్ల పరిధిలోని వరద నీరు నేరుగా మూసీనదిలో కలిసేందుకు సుమారు 110 కోట్ల రూపాయల నిధులతో గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఎస్ ఎన్ డిపి పనులు ప్రారంభించి అసంపూర్తిగా వదిలేసింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఎన్నికలలో ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ పీర్జాదిగూడ ప్రజలకు ఎస్ ఎన్ డి పి పనులు పూర్తి చేస్తామని ఇచ్చిన హామీని నెరవేర్చేందుకు సిద్ధమైంది. పీర్జాదిగూడలో ఎస్ ఎన్ డి పి పనులను పునః ప్రారంభించింది. అదేవిధంగా నిరుపేదల సొంతింటి కలను నెరవేర్చాలని దృఢ సంకల్పంతో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకంలో భాగంగా ఇందిరమ్మ కమిటీల ఆధ్వర్యంలో పారదర్శకంగా ఎన్నికైన లబ్ధిదారుల ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు భూమి పూజ కార్యక్రమం పీర్జాదిగూడ కార్పొరేషన్ లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పిర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీలను మాట తప్పకుండా నిలబెట్టుకుంటుందని,మహిళల కోసం గృహలక్ష్మి పథకాన్ని విజయవంతంగా అమలు చేస్తూ,యువకుల కోసం రాజీవ్ యువ వికాసం,నిరుద్యోగుల కోసం ఉద్యోగ నోటిఫికేషన్లు,నిరుపేదల సొంతింటి కలలు సహకారం చేసేందుకు ఇందిరమ్మండ్ల పథకాలను పారదర్శకంగా అమలు చేసేందుకు కృషి చేస్తుందని అన్నారు.

ముఖ్యంగా పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ ప్రజల వరద నీటి కష్టాలను కాంగ్రెస్ ప్రభుత్వం ఎస్ ఎన్ డి పి పనులు పూర్తి చేసి శాశ్వతంగా పరిష్కరిస్తుందని, గత ప్రభుత్వం ప్రజల కష్టాలను విస్మరించి ఎస్ ఎన్ డి పి పనులను గాలికి వదిలేసిందని, కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పీర్జాదిగూడ ప్రజలకు ఇచ్చిన మాట కోసం..ప్రజల సంక్షేమం కోసం.. ఎస్ ఎన్ డి పి పనులు పునః ప్రారంభం కావడం చాలా సంతోషంగా ఉందని, యుద్ధ ప్రాతిపదికన పనులు పూర్తి చేసేందుకు కృషి చేస్తున్నామని అన్నారు. ఎస్ ఎన్ డి పి పనులు తిరిగి ప్రారంభం అవ్వడానికి కృషి చేసిన టిపిసిసి ఉపాధ్యక్షులు,మేడ్చల్ నియోజకవర్గ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్,మాజీ ఎమ్మెల్యే మల్లిపెద్ది సుధీర్ రెడ్డి, మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, పీర్జాదిగూడ మాజీ మేయర్ అమర్ సింగ్, మాజీ డిప్యూటీ మేయర్ కుర్ర శివకుమార్ గౌడ్, మున్సిపల్ కమిషనర్ త్రిలేశ్వరరావు, ఎస్ ఎన్ డి పి ప్రత్యేక అధికారులకు,ఏఈ, డీఈ లకు,ఇతర అధికారులకు, కాంగ్రెస్ పార్టీ మాజీ కార్పొరేటర్లకు, ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులకు, సీనియర్ నాయకులకు, మహిళా నేతలకు, డివిజన్ ఇన్చార్జిలకు, పలు కాలనీల అధ్యక్ష, కార్యదర్శులకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నానన్నారు.

# రీజినల్ జాయింట్ డైరెక్టర్ కు ఫిర్యాదు

**జయభేరి, దేవరకొండ :**




బుధవారం నాడు పాఠశాల విద్య ప్రాంతీయ సంయుక్త సంచాలకుల వారి కార్యాలయంలో ఫిర్యాదు చేసిన తెలంగాణ గిరిజన సంస్కృతి పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు కేతావత్ బాబురామ్ నాయక్. ఈ సందర్భంగా బాబురామ్ నాయక్ మాట్లాడుతూ.. నల్గొండ జిల్లాలో ని పర్మిషన్ లేని స్కూల్, ను విద్యా సంస్థలను మూసివేయాలని వారు డిమాండ్ చేయడం జరిగింది. నల్లగొండ జిల్లా, దేవరకొండ పట్టణం, ముదిగొండ రోడ్డులోని పాలపురుషోత్తం బిల్డింగ్ లో అనుమతి లేకుండా నడుస్తున్న "ఖమ్మం శ్రీ చైతన్య టెక్నో హై స్కూల్" పై తక్షణ కఠిన చర్యలు తీసుకోవడం.. సంబంధిత ఎంఈఓ నిర్లక్ష్యంపై విచారణ జరిపి శాఖాపరమైన కఠిన చర్యలు తీసుకోవడం.. కోరడమైనది. ఈ ద్వారా దృష్టికి తీసుకురావలసిన విషయం ఏమనగా, నల్లగొండ జిల్లా, దేవరకొండ పట్టణం, ముదిగొండ రోడ్డులోని పాలపురుషోత్తం బిల్డింగ్ లో "ఖమ్మం శ్రీ చైతన్య టెక్నో హై స్కూల్" అనే పాఠశాల ప్రభుత్వం నుండి ఎటువంటి అధికారిక అనుమతులు లేకుండా పూర్తిగా అక్రమంగా విద్యా కార్యకలాపాలు నిర్వహిస్తోంది. పాఠశాలకు గతం నుండి ఎటువంటి ప్రభుత్వ గుర్తింపు లేదా నూతన అనుమతి గానీ, పునరుద్ధరణ గానీ లేదని స్థానిక సమాచారం ద్వారా నిర్ధారణ కావడమైంది. అయినప్పటికీ విద్యా కార్యక్రమాలు, అడ్మిషన్లు నిర్వహిస్తూ విద్యార్థుల భవిష్యత్తును ప్రమాదంలో నెట్టివేస్తున్నారు. ఈ విషయమై సంబంధిత మండల విద్యాధికారి (ఎంఈఓ) కి పలు మార్లు సమాచారం ఇవ్వబడినప్పటికీ వారు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం, పైగా "నాకు సంబంధం లేదు, వాళ్ళు పర్మిషన్ తీసుకోలేదు, వాళ్ల ఇష్టం వచ్చినట్టు చేసుకుంటున్నారు నాకు తెలియదు" అనే బాధాకరమైన, బాధ్యతారాహిత్య వ్యాఖ్యలు చేయడం గమనించదగిన విషయం. ఈ నిర్లక్ష్యం ప్రభుత్వం పరిపాలనా విలువలకు విరుద్ధంగా ఉంది. అదనంగా, పాఠశాల 100 మీటర్ల పరిధిలో లిక్కర్ బార్, ఫంక్షన్ హాల్ వంటి విద్యా శాఖ నిబంధనలకు విరుద్ధమైన సంస్థలు ఉన్నాయి అదేవిధంగా నల్లగొండ జిల్లా, దేవరకొండ పట్టణం, ముదిగొండ రోడ్డులోని పాలపురుషోత్తం బిల్డింగ్ లో అక్రమంగా నడుస్తున్న "ఖమ్మం శ్రీ చైతన్య టెక్నో హై స్కూల్" పై పూర్తిస్థాయి విచారణ జరిపి, అనుమతి లేకుండా నడపడం నిర్ధారించిన తరువాత తక్షణంగా మూసివేసి, ఇకపై అక్రమంగా నడపకుండా కఠిన చర్యలు తీసుకోవాలి. పాఠశాల యాజమాన్యంపై సంబంధిత చట్ట నిబంధనల ప్రకారం (PEO ద్వారా) చట్టపరమైన చర్యలు తీసుకోవాలి. మండల విద్యాధికారి (ఎంఈఓ) గారి నిర్లక్ష్యం, అలసత్వం పై శాఖాపరమైన విచారణ జరిపి, తగిన కఠిన చర్యలు తీసుకోవాలి. ఇతరు అధికారితో పాటు ఇతర అధికారులు కూడా ఈ వ్యవహారంలో పాత్ర ఉన్నారా అనే కోణంలో విజిలెన్స్ విచారణ జరిపించాలి. పాఠశాల పరిసరాలలో ఉన్న నిబంధనలకు వ్యతిరేకమైన అంశాలపై (లిక్కర్ బార్, ఫంక్షన్ హాల్ మొదలైనవి) చర్యలు తీసుకోవాలి అని తెలంగాణ గిరిజన సంస్కృతి పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు & విద్యార్థుల రాజకీయ పార్టీ జిల్లా అధ్యక్షులు కేతావత్ బాబురామ్ నాయక్ డిమాండ్ చేసినారు.

# ఆపరేషన్ దుర్గం చెరువు ఎప్పుడు

**జయభేరి, హైదరాబాద్, జూన్ 11:**



ఎన్ని రకాల విమర్శలు వచ్చినా.. ఎన్ని రకాల ఆరోపణలు వినిపించినా.. ఆక్రమణ తొలగింపు విషయంలో హైడ్రా ఏ మాత్రం వెనకడుగు వేయడం లేదు. పైగా మరింత దూకుడుగా వ్యవహరిస్తోంది. ఇటీవల హైదరాబాదులో హైడ్రాకు ఏకంగా పోలీస్ స్టేషన్ కూడా నిర్మించారు. దానిని తెలంగాణ ముఖ్యమంత్రి ప్రారంభించారు. హైడ్రాకు వాహనాలు కూడా సమకూర్చారు. అధికారులను కూడా నియమించారు. బడ్జెట్ కూడా కేటాయించారు. దీంతో హైడ్రా మరింత వేగంగా అడుగులు వేస్తోంది. అక్రమార్కుల గుండెల్లో నిద్రపోతోంది. ఆక్రమణలను ఎక్కడికక్కడ తొలగిస్తోంది. కోర్టు కేసులు ఎదురు కాకుండా.. న్యాయమూర్తులు ఎదుట తలవంచుకోకుండా.. అన్ని డాక్యుమెంట్స్ పరిశీలించి.. అని ఆధారాలను చూసుకొని ధైర్యంగా అడుగులు వేస్తోంది.. ఆక్రమణలను మొహమాటం లేకుండా తొలగిస్తోంది. ఇక ఇటీవలి కాలంలో హైడ్రా చేపట్టిన పనులు హైదరాబాద్ నగరవాసుల్లో హర్షాన్ని కలిగిస్తున్నాయి. ముఖ్యంగా బడా బాబుల ఆక్రమాలను హైడ్రా బయటపెట్టింది. ఆక్రమణలను తొలగించింది. జూబ్లీహిల్స్ నుంచి మొదలు పెడితే అమీన్పూర్ చెరువు వరకు హైడ్రా చేపట్టిన ప్రతి ఆపరేషన్ ప్రజల మనసులను చూరగొంటున్నది. ఏకంగా హైడ్రా బాస్ రంగనాథ్ సింగం అయిపోయారు. హైదరాబాద్ ప్రజల గుండెల్లో సూపర్ కాప్ గా వెలుగొందుతున్నారు.ఇక తాజాగా హైడ్రా అధిపతి రంగనాథ్ పర్యటించారు. ముఖ్యంగా హైదరాబాదులోని నాలాలలో వరద నీరు ప్రవహించే తీరును పరిశీలించారు.. ప్రధానంగా ఐటీ పరిశ్రమ నెలకొన్న మాదాపూర్ ప్రాంతంలో రంగనాథ్ పర్యటించడం సంచలనగా మారింది.. మాదాపూర్ లోని నెక్టార్ గార్డెన్స్ లో ఆన నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని రంగనాథ్ అధికారులకు సూచించారు. ఇటీవల ఈ ప్రాంత ప్రజలు రంగనాథ్ ని కలిసి వర్షాకాలంలో తాము ఎదుర్కొంటున్న ఇబ్బందులను వివరించారు..” వర్షం కురిస్తే చాలు నడుములోతు నీళ్లు మా కాలనీలలో నిల్వ ఉంటున్నాయి. చాలా రోజులపాటు ఆ నీరు కిందికి వెళ్లడం లేదు. ఆ సమయంలో బిక్కుబిక్కుమంటూ కాలం గడుపుతున్నాం.

ఆ సమస్యకు మీరే పరిష్కార మార్గం చూపించాలని” ఆయా కాలనీలవాసులు రంగనాథ్ దృష్టికి తమ సమస్యను తీసుకెళ్లారు.. దీంతో రంగనాథ్ మాదాపూర్ ప్రాంతానికి వెళ్లారు. ముఖ్యంగా దుర్గం చెరువు ప్రాంతాన్ని పరిశీలించారు. వచ్చేనీరు, వెళ్లే నీరు మొత్తాన్ని అధ్యయనం చేశారు.. వరద కాలువలను విస్తరించాలని.. వర్షాకాలంలో వరదను కొంచెం తగ్గిస్తే ముప్పు తగ్గించడానికి ఏమైనా అవకాశం ఉంటుందా అని అధికారులతో చర్చించారు. ఇక దుర్గం చెరువు కింది భాగంలో ఉన్న ఆక్రమణలను తొలగించాలని ఒక నిర్ణయానికి వచ్చారు. అన్నింటికంటే ముఖ్యంగా వరద కాలువకు ఏర్పడుతున్న ఆటంకాలను ఆయన దగ్గరుండి పరిశీలించారు.. దుర్గం చెరువులో ఇన్ ఆర్బిట్ మాల్ వైపు మట్టి పోయడంపై ఆయన అధికారులతో చర్చించారు. మట్టి అలా ఎలా పోస్తారు అని అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేసినట్టు తెలుస్తోంది.. ఈ మట్టి పోసిన వ్యక్తులు ఎవరు? అలా ఎందుకు చేశారు? దానివల్ల ఎదురవుతున్న సమస్యలు ఏమిటి? అనే ప్రశ్నలను సంబంధిత అధికారులకు రంగనాథ్ సంధించినట్టు తెలుస్తోంది.గతంలో అధికారంలో ఉన్న పార్టీ నాయకులు దుర్గం చెరువు ప్రాంతంలో అడ్డగోలుగా అక్రమాలకు పాల్పడ్డారని స్థానికులు ఆరోపిస్తున్నారు. లోతట్టు ప్రాంతాలను ప్లాట్లుగా చేసి విక్రయించారని విమర్శిస్తున్నారు. ఇవే విషయాలను ఇటీవల కాలంలో రంగనాథ్ దృష్టికి తీసుకెళ్లినట్టు తెలుస్తోంది. అందువల్లే ఆయన దుర్గం చెరువు ప్రాంతాన్ని సందర్శించినట్టు తెలుస్తోంది. గత ప్రభుత్వంలో కీలకంగా ఉన్న నాయకులకు దగ్గరగా ఉన్న వ్యక్తులు దుర్గం చెరువును ఆక్రమించారని.. ప్లాట్లు చేసి విక్రయించారని ఆ పరిసర ప్రాంతాల ప్రజలు పకడ్బందీ ఆధారాలతో రంగనాథ్ ను కలిశారని తెలుస్తోంది. అయితే ఆ వివరాలను సరిపోల్చుకోవడానికే రంగనాథ్ క్షేత్రస్థాయిలో పర్యటించారని.. త్వరలోనే చర్యలు తీసుకుంటారని తెలుస్తోంది. ఒకవేళ ఇదే గనుక జరిగితే దుర్గం చెరువు ఆక్రమణలు దాదాపుగా తొలగిపోతాయని స్థానికులు అంటున్నారు. అంతేకాదు వర్షాకాలంలో తమకు వరద సమస్య కూడా తగ్గిపోతుందని వారు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. మరి రంగనాథ్ దుర్గం చెరువు విషయంలో ఎటువంటి నిర్ణయం తీసుకుంటారనేది చూడాల్సి ఉంది.



## అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు

■ మున్సిపల్ పట్టణ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు కుండ భానుచందర్

**జయభేరి, మేడ్చల్ :**

గుండ్లపోచంపల్లి మున్సిపల్ పట్టణంలో అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు తప్పకుండా మంజూరు చేయడం జరుగుతుందని మున్సిపల్ పట్టణ కాంగ్రెస్ పార్టీ ఎస్ఎస్సీ అధ్యక్షులు కుండ భానుచందర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుండ్లపోచంపల్లి మున్సిపల్ పట్టణంలో గల అర్హులైన పేద ప్రజలందరికీ తప్పకుండా ఇందిరమ్మ ఇండ్లు వస్తాయని ఇందిరమ్మ కమిటీ సభ్యులు, అలాగే మున్సిపల్ అధికారులు కలిసి పేదలను గుర్తించి తప్పకుండా ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద వచ్చే 5 లక్షల రూపాయలు తప్పకుండా మంజూరు చేసే విధంగా కృషి చేస్తామని ఆయన చెప్పారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మరాజ్యంలో ప్రతి పేదవాడికి న్యాయం జరుగుతుందని పేద కలలను సహకారం చేసే విధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అడుగులు ముందుకు వేస్తున్నారని భానుచందర్ వెల్లడించారు. మున్సిపల్ పట్టణంలోని ప్రతి పేదవాడికి న్యాయం జరగాలంటే అది కేవలం కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. గతంలో ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి పేదవారికి భూములను ఇండ్లను పంపిణీ చేసిన ఘనత కూడా ఇందిరా గాంధీకే దక్కిందని ఆయన స్పష్టం చేశారు. గత 10 సంవత్సరాల కాలంలో పేదవాడు కూడా సంతోషంగా లేరని, మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడంతో తెలంగాణ రాష్ట్ర ప్రజలందరూ ఎంతో సంతోషంగా ఉన్నారని భానుచందర్ తెలిపారు. అంతేకాకుండా కాంగ్రెస్ ప్రభుత్వంలో దళితులకు పెద్దపీట వేస్తూ నాలుగు మంత్రి పదవులు ఇవ్వడం కూడా చాలా సంతోషకరమని ఆయన చెప్పారు. తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వంలో దళితులకు ఎన్నో అవమానాలు జరిగితే రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వంలో దళితులకు పదవులు కట్టబెట్టి దళితుల ఆత్మగౌరవానికి పెద్ద పీట వేసినందుకు ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి, సహచర మంత్రులకు కుండ భానుచందర్ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## బీజేపీ నేతల అరెస్టు

**జయభేరి, కూకట్ పల్లి :**

కెపిహెచ్ బి కాలనీలో జరుగుతున్న హౌసింగ్ బోర్డ్ స్థలాల వేలం పాటను అడ్డుకునేందుకు వచ్చిన బీజేపీ నాయకులను పోలీసులు అరెస్టు చేసి కె.పి.హెచ్.బి పోలీస్ స్టేషన్ కు తరలించారు. పేద మధ్యతరగతి ప్రజల కోసం ఏర్పడిన హౌసింగ్ బోర్డ్ వ్యాపారం చేయడం ఏమిటని భాజపా కూకట్ పల్లి ఇంచార్జ్ మాధవరం కాంతారావు ప్రశ్నించారు. వేలం పాటను నిలిపివేసి ప్రజా ప్రయోజనం కోసం ఉపయోగించాలని, బీదవారికి అందించాలని డిమాండ్ చేసారు. కూకట్పల్లి కెపిహెచ్ బి కాలనీ కమ్యూనిటీ హాలులో బుధవారం 11 గంటల నుండి తెలంగాణా హౌసింగ్ బోర్డులోని 18 ప్లాట్ల వేలం పాట కొనసాగింది. వేలం పాటను అడ్డుకొనే ప్రయత్నం చేసిన బీజేపీ నాయకులను పోలీసులు అరెస్టు చేసారు. వేలం సాఫీగా నిర్వహించేందుకు ముందస్తుగా బందోబస్తు ఏర్పాటు చేసారు.

# పాఠశాలకు మరమ్మత్తులు ప్రారంభం

- బండ్లగూడ పాఠశాల దుస్థితిపై చలించిన మధుయాష్కీ గౌడ్
- తనతోపాటు వచ్చిన అందరితో అప్పటికప్పుడు సహాయం చేయించిన మధుయాష్కీ గౌడ్
- జిల్లా మంత్రి కలెక్టర్ తో మాట్లాడి నూతన భవన నిర్మాణానికి చర్యలు చేపడతామని హామీ



**జయభేరి, ఎల్బీనగర్ :**

బండ్లగూడ లోని ప్రభుత్వ పాఠశాలను మాజీ ఎంపీ, కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకులు మధుయాష్కీ గౌడ్ బుధవారం సందర్శించారు. పాత గోడలు.. వర్షానికి కురిసే రేకుల షెడ్డు.. నేలపై ఎలుకలు చేసిన రంధ్రాలు చూసి చలించిపోయాడు. వెంటనే తన జేబులో నుంచి డబ్బులు తీశాడు. వచ్చింది ఫోటోలు దిగి షో చేయడానికి కాదు.. మీరు కూడా సహాయం చేయండి అంటూ తన వెంట వచ్చిన నాయకులు, కార్యకర్తలు అందరికీ ఒక హితబోధ చేశాడు. దీంతో తలా రూ.1000 సహాయం చేశారు. అందరి సహాయంతో పోగుపడిన డబ్బులతో.. ఆ పాఠశాల రేకుల షెడ్డు వర్షానికి కురవకుండా చేయడంతో పాటు వెను వెంటనే మరమ్మత్తుల పనులు ప్రారంభింప చేశారు.

నాయకులు జనాల్లోకి వచ్చినప్పుడు పై పైన షో చేస్తుంటారు. ఇది చేస్తాం అది చేస్తామంటూ చెప్పి వెళ్తారు. కానీ అందుకు భిన్నంగా టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ మధుయాష్కీ గౌడ్ గారు వ్యవహరిస్తూ తనదైన శైలిని చాటుకున్నారు. పర్యటనలో భాగంగా నాగోల్ డివిజన్ బండ్లగూడ స్కూల్ ను బుధవారం పరిశీలించారు. 100 మంది విద్యార్థులు ఉన్న ఆ పాఠశాలను చూసి తక్షణం పై విధంగా స్పందించారు. ప్రభుత్వం నుంచి నిధులు మంజూరు చేసి ఆ పనులు అయ్యేంతవరకు విద్యార్థులు ఎలా ఉండగలరని ఆలోచించారు. తక్షణం సహాయం చేయడం ఒక నాయకుడి విధిగా భావించి పాఠశాల భవనానికి మరమ్మత్తులు ప్రారంభించారు.

అంతే కాకుండా కుర్చీలు, టేబుల్స్ ను తాను పంపిస్తానని పేర్కొన్నారు. ప్రభుత్వం నుంచి నూతన పాఠశాల భవనం నిర్మాణంపై డీఈఓ తో పాటు ఇతర ఉన్నతాధికాలతో మాట్లాడారు. పాఠశాల నిర్మించే కొంత మేర స్థలానికి సంబంధించి కోర్ట్ కేసు ఉన్నందున .. మిగతా స్థలంలో పాఠశాల నిర్మాణం చేపట్టేందుకు చర్యలు చేపట్టాలని సూచించారు. జిల్లా మంత్రి శ్రీధర్ బాబు, కలెక్టర్ తో మాట్లాడి పాఠశాల భవన నిర్మాణం చేయిస్తామని స్థానికులతో ఆయన పేర్కొన్నారు.

బండ్లగూడ పాత గ్రామంలో అడ్డగోలుగా తోవ్వేసిన రోడ్లను పరిశీలించారు. జిహెచ్ఎంసి అధికారులతో ఫోన్లో మాట్లాడిన ఆయన.. తవ్వేసిన తర్వాత వెంటనే కొత్తగా రోడ్డు ఎందుకు వేయలేదని ప్రశ్నించారు. వెంటనే రోడ్డు నిర్మించే చర్యలు ప్రారంభించాలని సూచించారు. బండ్లగూడ లోని మహిళా భవనాన్ని సందర్శించారు. ఆ భవన ప్రాంగణంలోని స్థలంలో ఓపెన్ జిమ్ తో కూడిన పార్కును అభివృద్ధి చేయిస్తామని స్థానికులతో పేర్కొన్నారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ వాజీ ప్రకాష్ గౌడ్, బండ్లగూడ గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు చెరుకు భవాని శంకర్ గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు పాశం అశోక్ గౌడ్, బుద్ధ సత్యనారాయణ, బీమిడి రామకృష్ణారెడ్డి, చెరుకు జంగయ్య గౌడ్, సహదేవ్ గౌడ్, పంగా గౌతం, తూర్పాటి జగదీష్, నూనెమూతల లక్ష్మయ్య, టి నారాయణ, కే రాఘవేందర్ గౌడ్, తూర్పాటి సతీష్, ఎన్ రాఘవేందర్ గౌడ్, నవీన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# కెసిఆర్ కు నోటీసులు కాంగ్రెస్ పార్టీ రాజకీయ కుట్రే

- BRSV రాష్ట్ర ఉపాధ్యక్షులు వేముల రాజు

**జయభేరి, దేవరకొండ :**

తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ని రాజకీయంగా ఎదుర్కొనే దమ్ము లేకనే ఎలాంటి లోపాలు లేని కాళేశ్వరం ప్రాజెక్టుపై విషంకక్కుతూ ఆయనకు నోటీసులు జారీ చేయడం కాంగ్రెస్ పార్టీ రాజకీయ కుట్రలో భాగమేనని బిఆర్ఎస్వి రాష్ట్ర ఉపాధ్యక్షులు వేములరాజు ఆరోపించారు.. కాలేశ్వరం ప్రాజెక్టులో భాగమైన మేడిగడ్డ అన్నారం ,సుందిళ్ల బరాజ్ విచారణకు ఏర్పాటైన కమిషన్ ముందుకు బిఆర్ఎస్ అధినేత తెలంగాణ తొలి ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు హాజరైన నేపథ్యంలో స్థానికంగా అయినా విలేకరులతో మాట్లాడుతూ.. కెసిఆర్ ని విచారణ పిలవడానికి యావత్ తెలంగాణ ప్రజలందరూ కూడా బ్లాక్ డే గా పరిగణిస్తున్నారని కేసులు విచారణకు భయపడలేదు అని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తొలి రోజు నుంచే కక్ష సాధింపుల పరువానికి తెరలేపిన సీఎం రేవంత్ రెడ్డికి ప్రజా కోర్టులో శిక్ష తప్పదని అన్నారు. సబ్బండ వర్గాలను కలుపుకొని సుదీర్ఘ పోరాటం చేసి తెలంగాణ తెచ్చి దేశంలోనే అగ్రగామిగా నిలపడానికి నిరంతరం శ్రమించి తెలంగాణ బాగును ఆశించిన కేసీఆర్ ని విచారణ పేరిట వేధింపులకు గురిచేయలని కాంగ్రెస్ చూస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు విషయంలో కాంగ్రెస్ పార్టీ పూర్తిగా వైపల్యం చెంది బి ఆర్ ఎస్ పార్టీ నాయకులను కక్ష సాధింపు చర్యలతో ఇబ్బంది పెట్టలని చూస్తుందని 18 నెలలకే కాంగ్రెస్ పరిపాలన తెలంగాణకు శాపంగా మారిందని ప్రజలందరూ అనుకుంటున్నారని ఆయన అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో ఆంధ్ర పాలకుల కుట్రలకు సమాధానంగా కాలేశ్వరం ప్రాజెక్టును కేసీఆర్ నిర్వహించారని పేర్కొన్నారు.

# తెలంగాణ ఉద్యమకారుల నిరసన

**జయభేరి, హైదరాబాద్:**

పదేళ్లు పరిపాలించిన బీఆర్ఎస్ గత ప్రభుత్వంలో తెలంగాణ ఉద్యమకారులకు ఎలాంటి న్యాయం జరగలేదని తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారుల మహిళా వేదిక రాష్ట్ర అధ్యక్షురాలు కోతి మాధవిరెడ్డి ధ్వజమెత్తారు. హైదరాబాద్ నాంపల్లి లోని గన్ పార్క్ వద్ద తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేసీఆర్ ఇచ్చిన హామీల మేరకు ఉద్యమకారులకు మోసం చేశారని, అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి రెండేళ్లు గడుస్తున్నా మేనిఫెస్టోలో ప్రకటించిన ప్రకారం ఉద్యమకారులను పట్టించుకోకపోవడం శోచనీయమన్నారు. రాహుల్, సోనియా గాంధీ ఇచ్చిన హామీలు మేరకే రేవంత్ రెడ్డి ఉద్యమకారులకు 250 గజాల స్థలాన్ని, సంక్షేమ బోర్డును ఏర్పాటు చేస్తామని చెప్పి మొండి చేయి చూపించారని మండిపడ్డారు. నాటి తెలంగాణ ఉద్యమంలో మహిళల పాత్ర ఎంతో కీలకమని కొనియాడారు. ఇప్పటికైనా రేవంత్ ప్రభుత్వం తక్షణమే స్పందించి ఉద్యమకారులకు 250 గజాల స్థలాన్ని, అలాగే సంక్షేమ సంఘంను ఏర్పాటు చేయాలని కోరారు. లేని పక్షాన పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు

# కొత్త రికార్డులను రాస్తున్న వైట్ మెటల్

**జయభేరి, ముంబై, జూన్ 11:**

వెండి ధరలు ఇటీవల కాలంలో పెట్టుబడిదారులను ఇన్వెస్టర్లను బాగా ఆకర్షిస్తున్నాయి. రోజురోజుకూ రికార్డులను తిరగరాస్తున్న వెండి ధరలు ఇప్పుడు కొత్త శిఖరాలను చేరుకుంటున్నాయి. నిపుణుల అంచనా ప్రకారం.. ఈ దీపావళి నాటికి వెండి ధరలు కిలోకు రూ.1.30 లక్షలు దాటే అవకాశం ఉంది. ఈ అంచనా కేవలం ఇన్వెస్టర్లకే కాదు, సామాన్య ప్రజలకు కూడా ఒక పెద్ద సంకేతం. మరి వెండి ధరలు ఎందుకు పెరుగుతున్నాయి? భవిష్యత్తులో ఎలా ఉండబోతున్నాయి? అనేది ఇప్పుడు వివరంగా చూద్దాం.కేడియా అడ్వైజరీ డైరెక్టర్ అజయ్ సురేష్ కేడియా ప్రకారం.. దీపావళి నాటికి వెండి ధరలు మరింత పెరిగే అవకాశం ఉంది. వెండి ధర కిలోకు రూ.1.25 లక్షల నుండి రూ.1.30 లక్షల వరకు వెళ్లవచ్చని ఆయన అంచనా వేశారు. దీనికి అతి పెద్ద కారణం ప్రపంచ మార్కెట్‌లో సాంకేతిక బ్రేకౌట్ అని ఆయన తెలిపారు. ఇటీవల వెండి అంతర్జాతీయ మార్కెట్‌లో ఔన్స్‌కు 37 డాలర్ల స్థాయిని తాకింది. ఇది ఒక ముఖ్యమైన మైలురాయి. అమెరికా, చైనా మధ్య వాణిజ్య ఉద్రిక్తతలు తగ్గడం వల్ల పారిశ్రామిక డిమాండ్ పెరిగింది. వెండి దాదాపు 5356శాతం వరకు పారిశ్రామిక రంగాల్లో ఉపయోగించబడుతుంది. ముఖ్యంగా క్లీన్ ఎనర్జీ, 5G టెక్నాలజీ, ఎలక్ట్రిక్ వాహనాలు వంటి వాటిల్లో దీనికి డిమాండ్ నిరంతరం పెరుగుతోంది.అజయ్ కేడియా చెప్పినట్లుగా.. ప్రస్తుతం గోల్డ్‌సిల్వర్ నిష్పత్తి 91 దగ్గర ఉంది. దీని అర్థం ఏంటంటే.. బంగారంతో పోలిస్తే వెండి ఇంకా పెట్టుబడికి



ఆకర్షణీయంగా ఉంది. చరిత్రలో ఈ నిష్పత్తి 90 కంటే ఎక్కువ ఉన్నప్పుడు, అది తగ్గినప్పుడు వెండి ధరలు వేగంగా పెరిగేవి. సిల్వర్ ఇన్‌స్టిట్యూట్ తాజా నివేదిక ప్రకారం.. వెండి సరఫరాలో కొరత, డిమాండ్ పెరుగుదల కారణంగా.. ఇది వరుసగా ఐదవ సంవత్సరం కూడా లోటులో ఉంది. ఈ లోటు ధరలను మరింత పెంచుతోంది.వెండిలో పెట్టుబడులను పెంచడంలో ఎక్స్ఛేంజ్ ట్రేడెడ్ ఫండ్స్ పాత్ర చాలా కీలకమైనది. గతంలో ధనతేరస్ లేదా అక్షయ తృతీయ వంటి పండుగలకు మాత్రమే వెండిని కొనేవారు. కానీ ఇప్పుడు ప్రజలు దీనిని ఒక పెట్టుబడి ఎంపికగా చూస్తున్నారు. డిజిటల్ వెండి, ఈటీఎఫ్‌ల ద్వారా చిన్న ఇన్వెస్టర్లు కూడా ఇందులో పాల్గొంటున్నారు. మ్యూచువల్ ఫండ్స్ కూడా మల్టీఅసెట్ ఫండ్స్‌లో వెండిని చేర్చడం ప్రారంభించాయి. దీనివల్ల దీని ప్రజాదరణ మరింత పెరిగిందికేడియా అంచనా ప్రకారం.. వెండి ధరలు ఈ సంవత్సరం చివరి నాటికి ముఖ్యంగా దీపావళి నాటికి రూ. 1.30 లక్షలకు చేరుకోవచ్చు. గత 60 రోజుల్లో వెండి 24శాతం రాబడిని ఇచ్చింది. ఇది ఇతర పెట్టుబడి ఎంపికల కంటే చాలా ఎక్కువ. పారిశ్రామిక డిమాండ్, సరఫరాలో కొరత, పెట్టుబడిదారుల ఆసక్తి పెరుగుదల కారణంగా వెండి ఈ జోరు కొనసాగించే అవకాశం ఉంది.బంగారంతో పోలిస్తే వెండిని రాబడి కోసం ఒక మంచి ఎంపికగా పరిగణిస్తున్నారు. నిపుణుల అభిప్రాయం ప్రకారం.. లాంగ్ టర్మ్ పెట్టుబడికి ఇది ఒక సువర్ణావకాశం. ఈ దీపావళికి మీరు పెట్టుబడి పెట్టాలని ఆలోచిస్తున్నట్లయితే వెండిపై ఒక కన్ను వేసి ఉంచండి. వెండి ధరలు తమ రికార్డులను బద్దలు కొట్టి, కొత్త రికార్డులను సృష్టించవచ్చు.

# రాజీవ్ వికాసం.. మరింత ఆలస్యం

**జయభేరి, మెదక్, జూన్ 11 :**

నిరుద్యోగ యువతకు వివిధ రంగాల్లో పెట్టుబడిసాయం అందించే దిశగా ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం పథకం అమలుకు శ్రీకారం చుట్టింది. వ్యవసాయ రంగంతో పాటు చిన్న తరహా పరిశ్రమల ఏర్పాటుతో యువత ఆర్థిక పురోగతి పొందేలా కార్యాచరణ చేసింది. అర్హులైన యువకుల నుంచి దరఖాస్తులు స్వీకరించింది. అనంతరం రాష్ట్ర ఆవిర్భావ వేడుకల్లో లబ్దిదారులకు సాయం అందించాల్సి ఉండగా పలు ఆరోపణల నేపథ్యంలో కార్యక్రమం వాయిదా పడింది. జిల్లాలోని మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట జిల్లాల్లోని ఆయా మండలాలు, మున్సిపాలిటీల పరిధిలో మొత్తంగా సుమారు 65వేల వరకు దరఖాస్తులు వచ్చినట్లు తెలుస్తోంది. మెదక్ జిల్లాలో 20వేలకు పైగా, సంగారెడ్డి జిల్లాలో 25వేల వరకు, సిద్దిపేట జిల్లాలో మరో 20వేల వరకు దరఖాస్తులు వచ్చినట్లు అధికారులు చెబుతున్నారు. రాజీవ్ యువ వికాసంలో భాగంగా ఎస్టీ, ఎస్సీ బీసీ, మైనార్టీ సామాజిక వర్గాల నుంచి దరఖాస్తులు ఆహ్వానించగా ఆయా సామాజిక వర్గాల నుంచి దరఖాస్తులు పోటెత్తాయి. ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం యూనిట్ల పంపిణీని వాయిదా వేయడంతో ఆయా కేటగిరీలకు దరఖాస్తులు చేసు కున్న లబ్దిదారులు తీవ్ర నిరాశకు లోనవుతున్నారు. మొదటగా ప్రభుత్వం దరఖాస్తుదారులకు మండల పరిషత్ కార్యాలయాల్లో ఇంటర్వ్యూలు నిర్వహించి, అర్హులైన వారికి యూనిట్ విలువ ప్రకారం అయిదు విడతల్లో




అక్టోబర్ వరకు మంజూరు పత్రాలు ఇవ్వాలని సర్కారు నిర్ణయించింది.దీనిలో భాగంగా మొదటి విడతలో కేటగిరీ 1లో రూ.50 వేలు, కేటగిరీ 2 లో రూ.1లక్ష వరకు ఎంపికైన లబ్దిదారులకు జూన్ 9 వరకు మంజూరు పత్రాలు పంపిణీ చేసి 15 లోపు శిక్షణ ఇవ్వాలని నిర్ణయించారు. అలాగే నెలాఖరులోపు రాయితీ విడుదల చేసి గ్రౌండింగ్ పూర్తి చేయాలని తొలుత భావించారు. కానీ ఈ పంపిణీ ప్రక్రియ వాయిదా పడటంతో లబ్దిదారులు తీవ్ర నిరాశకు లోనవుతున్నారు. అయితే ఈ నెల 5న జరిగిన మంత్రి వర్గ సమావేశంలో సైతం స్పష్టమైన సంకేతాలు ప్రభుత్వం ఇవ్వలేక పోయింది. ఈ విషయంపై సంబంధిత అధికారులను అడగగా ప్రభుత్వం నుంచి తదుపరి వచ్చే మార్గదర్శకాల మేరకు నడుచుకుంటామని చెబుతున్నారు. ఉమ్మడి జిల్లాలో 1, 2 కేటగిరీల్లో వేలాది మంది దరఖాస్తులు చేసుకున్నారు. వీరిలో అర్హులైన వారిని గుర్తించి రాష్ట్ర ఆవిర్భావం రోజున లాంఛనంగా కార్యక్రమాన్ని ప్రారంభించాలని అధికారులు భావించారు. కానీ పెద్ద సంఖ్యలో దరఖాస్తులు రావడం, అర్హుల ఎంపికలో పొరపాట్లు జరిగాయనే ఆరోపణల నేపథ్యంలో పూర్తిస్థాయిలో పరిశీలన తర్వాతే లబ్దిదారుల జాబితాను ప్రకటించాలన్న డిమాండ్లు వ్యక్తమయ్యాయి. మరింత లోతుగా విచారణ చేసి నిజమైన లబ్దిదారులకు మాత్రమే సాయం అందించాలన్న వినతులతో జూన్ 2న ప్రారంభం కావాల్సిన కార్యక్రమం వాయిదా పడింది. తిరిగి ఈ ప్రక్రియ ఎప్పుడు ప్రారంభమవుతుందో అనే విషయంపై స్పష్టత లేకపోవడంతో లబ్దిదారులు ఆందోళన చెందుతున్నారు.



# శ్రీ వెంకటేశ్వర అలివేలు మంగమ్మ స్వామి కళ్యాణంలో పాల్గొన్న జాలే

**జయభేరి, చందంపేట :**

చందంపేట మండలంలోని చిత్రియాల గ్రామంలో శ్రీ వెంకటేశ్వర అలివేలు మంగమ్మ స్వామి వార్ల కళ్యాణం జరిపించిన జాలే నరసింహారెడ్డి పీసీసీ సభ్యులు PACS చైర్మన్. నరసింహారెడ్డి వెంకటేశ్వర అలివేలు మంగమ్మ స్వామి వార్లను దర్శించుకొని వేదపండితుల మంత్రోచ్చారణ నడుమ ప్రత్యేక పూజలు నిర్వహించి సుమారు 500 ల మందికి పైగా అన్న ప్రసాదం ఏర్పాటు చేయడం జరిగినది. ఈ సందర్భంగా నరసింహారెడ్డి మాట్లాడుతూ ఆ స్వాముల వారి ఆశీస్సులు దేవరకొండ నియోజకవర్గ ప్రాంత ప్రజలపై ఉండి సకాలంలో వర్షాలు కురిసి ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో పాడి పంటలతో సుభిక్షంగా ఉండాలని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు వివిధ గ్రామ ప్రజా ప్రతినిధులు ప్రజలు పాల్గొన్నారు.

# కరాటే సమ్మర్ క్యాంపు విద్యార్థులకు ప్రశంసపత్రాలు



**జయభేరి, దేవరకొండ :**

జిల్లా యువజన మరియు క్రీడాశాఖ, నల్గొండ స్పోర్ట్స్ కరాటే అసోసియేషన్ నల్గొండ ఆధ్వర్యంలో జిల్లా యువజన మరియు క్రీడాల అధికారి కుంభం నర్సిరెడ్డి నిర్వహించిన దేవరకొండ ఉచిత వేసవి కరాటే శిక్షణ శిభిరం చిత్తనూరి మాస్టర్ శ్రీనివాస్ నిర్వహించి సమ్మర్ క్యాంపు ప్రశంస పత్రాలను ఇవ్వడం జరిగింది. ఇట్టి కార్యక్రమం కు RK సేవా ఫౌండేషన్ అధ్యక్షులు పున్న రామకృష్ణ మాట్లాడుతూ కరాటే వలన ఆత్మ రక్షణ, ధైర్యం, క్రమశిక్షణ, ఆరోగ్యంగా ఉంటారని కొనియాడడం జరిగింది. దేవరకొండ కరాటే అసోసియేషన్ కు మా యొక్క సహాయాసహకారాలు ఎల్లపుడు ఉంటాయని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమం కు ముషీని అంజి, RK సేవా ఫౌండేషన్ ఉప అధ్యక్షులు Md. అన్వార్, జనరల్ సెక్రటరీ పొట్ట విజయ్ కుమార్, md. మాకబుల్, coach సబ్బర్, మాస్టర్ జగన్, T. ప్రతాప్, శ్రీనివాస్, శోభన్ లాల్, సైదులు, తదితరులు పాల్గొన్నారు.

# బస్సులో దొరికిన బంగారం.. నగదు అందజేసి నిజాయితీ చాటుకున్నారు



**జయభేరి, దేవరకొండ :**

దేవరకొండ ఆర్టీసీ కండక్టర్ దార యాదయ్య, డ్రైవర్ నజీరుద్దీన్ బస్సులో దొరికిన బంగారం, కొంత నగదు ఉన్న బాక్స్ ను డిపో అధికారులకు అందజేసి నిజాయితీ చాటుకున్నారు. దేవరకొండ హైదరాబాద్ రూట్ లో నడుస్తున్న బస్సులో బుధవారం ఓ మహిళా ప్రయాణికురాలు చింతపల్లి నుంచి సంతోష్ నగర్ కు ప్రయాణిస్తూ.. బంగారి చెవి రింగులు (అర్థ తులం), రూ.650 ఉన్న బాక్స్ ను మర్చిపోయినట్లు తెలిపారు. కండక్టర్ యాదయ్య, డ్రైవర్ నజీరుద్దీన్ గమనించి భద్రంగా దేవరకొండలో అందజేశారు. ఆర్టీసీ ఏడీసీ ఉపేందర్, సెక్యూరిటీ సిబ్బంది సమక్షంలో విచారణ చేసి పోగొట్టుకున్న కుటుంబ సభ్యులకు అందజేశారు. నిజాయితీ చాటుకున్న సిబ్బందిని ఆర్టీసీ అధికారులు అభినందనలు తెలిపారు. బాధిత కుటుంబం వారు కృతజ్ఞతలు తెలిపారు.

# ఏపీలో 10 గంటల పని

**జయభేరి, విజయవాడ, జూన్ 11 :**

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సంచలన నిర్ణయం తీసుకుంది. ప్రైవేటు పరిశ్రమల పని గంటలను పెంచుతూ ఉత్తర్వులు జారీ చేసింది. ఇకపై ప్రైవేటు రంగంలో పని చేసే ఉద్యోగులు పది గంటలు పని చేయాల్సి ఉంటుంది. ప్రైవేట్ రంగంలో పనిచేసే ఉద్యోగుల కోసం కార్మిక చట్టాల్లో భారీ మార్పులు చేపట్టింది. సవరించిన 'ఆంధ్రప్రదేశ్ ఫ్యాక్టరీల చట్టం' ప్రకారం ఇప్పటి వరకు 9 గంటలు పని చేసిన ఉద్యోగులు రోజుకు 10 గంటలు పని చేయాల్సి ఉంటుంది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఉద్యోగులు రోజుకు గరిష్టంగా 8 గంటలు పని చేయడానికి పరిమితి ఉండేది. కొత్త రాష్ట్రం ఏర్పాటు అయిన తర్వాత పరిస్థితులు పూర్తిగా మారిపోయాయి. పెట్టుబడులు భారీగా ఆకర్షించేందుకు చేస్తున్న ప్రయత్నాల్లో పని గంటల పెంపు కూడా ఒకటి. మ్యాన్‌పవర్ అధికంగా ఉన్న ఆంధ్రప్రదేశ్‌లో పని గంటలు కూడా 10 గంటలు చేస్తే పరిశ్రమలు వచ్చేందుకు మొగ్గు చూపుతాయని ప్రభుత్వం భావిస్తోంది. అందుకే పదేళ్ల క్రితం 8 గంటలుగా ఉన్న వర్కింగ్ అవర్స్‌ను 9 గంటలకు పెంచారు. ఇప్పుడు సెక్షన్ 54 కింద మార్పులు చేర్పులు చేసి 10 గంటలు చేశారు. దీనితో పాటు సెక్షన్ 55లో కూడా సవరణలు చేశారు. ఓవర్ టైం గరిష్ట పరిమితిలో కూడా మార్పులు చేశారు. మొదట ఇది 75 గంటలు ఉండగా, ఇప్పుడు 144 గంటలకు పెంచారు. రాష్ట్ర సమాచార, పౌర సంబంధాల మంత్రి కె. పార్థసారథి మాట్లాడుతూ, ఈ మార్పులు ప్రభుత్వ "ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్" విధానంలో భాగమని అన్నారు. నిబంధనలను కొద్దిగా సడలించడం వల్ల ఆంధ్రప్రదేశ్‌లో ఎక్కువ పెట్టుబడులు వస్తాయని, వ్యాపారం చేయడం సులభం అవుతుందని ఆయన అన్నారు. పని గంటలు పెంచడాన్ని కార్మిక సంఘాలు వ్యతిరేకించాయి. కొత్త నిబంధనల కారణంగా ఫ్యాక్టరీ యజమానులు కార్మికులతో నిర్ణీత సమయం కంటే ఎక్కువ, అంటే రెండు గంటలు అదనంగా పని చేయించుకోవచ్చని వారు అంటున్నారు. దీనివల్ల ఉద్యోగులు రోజుకు 12 గంటలు లేదా అంతకంటే ఎక్కువ పని చేయాల్సి రావొచ్చు, ఇది వారి ఆరోగ్యం, వ్యక్తిగత జీవితంపై పెను ప్రభావం చూపుతుందని అంటున్నారు.భారత్ కార్మిక చట్టాలు, ఫ్యాక్టరీస్ ఆక్ట్1948, షాప్స్ అండ్ ఎస్టాబ్లిష్మెంట్స్ ఆక్ట్1953 ప్రకారం ఎనిమిది గంటల వర్కింగ్ అవర్స్ మాత్రమే అమలులో ఉంది. కానీ ప్లాంటేషన్స్ శ్రామిక చట్టం, 1951 వంటి కొన్ని ప్రత్యేక చట్టాల ప్రకారం కొన్ని రాష్ట్రాల్లోని ప్రత్యేక వెసులుబాటు పొందుతున్నాయి. 10 గంటల వర్కింగ్ అవర్స్‌ను అమలు చేస్తున్నాయి. అవి అస్సాం (టీ ఎస్టేట్స్), తమిళనాడు (ప్లాంటేషన్స్, టెక్స్టైల్స్), కేరళ (ప్లాంటేషన్స్, కొన్ని ఇండస్ట్రీలు), కర్ణాటక (కాఫీ ఎస్టేట్స్, కొన్ని ఫ్యాక్టరీలు), మహారాష్ట్ర (కొన్ని ఫ్యాక్టరీలు, టెక్స్టైల్స్), పశ్చిమ బెంగాల్ (టీ ఎస్టేట్స్, కొన్ని ఫ్యాక్టరీలు) ఇప్పుడు ఈ జాబితాలోకి ఆంధ్రప్రదేశ్ కూడా చేరిపోయింది.



## పెళ్లి పీటలెక్కబోతున్న చిన్నారి పెళ్లికూతురు..!


బలికా వధు సీరియల్ ఫేమ్ అవిరా గోర్ త్వరలోనే పెళ్లి పీటలెక్కనున్నది. తన ప్రియుడు మిలింద్ చంద్వానీని పెళ్లి చేసుకోబోతున్నది. గత కొంతకాలంగా ఇద్దరు డేటింగ్ చేస్తున్నారు. ఈ క్రమంలో ప్రియుడు మిలింద్ చంద్వానీతో నిశ్చితార్థం చేసుకున్నది. ఇందుకు సంబంధించిన ఫొటోలను సోషల్ మీడియా వేదికగా అభిమానులతో పంచుకున్నది. ఈ సందర్భంగా ఎమోషనల్ క్యాప్షన్ జోడించి.. ఫొటోలను షేర్ చేసింది. 'అతను అడిగాడు. నేను నవ్వాను. ఏడ్చాను. ఆ తర్వాత గట్టి అరిచి ఎస్ అని చెప్పాను. నా జీవితంలో ఈజియెస్ట్ 'అవును' అని చెప్పాను. ప్రేమ అన్నది పరిపూర్ణం కాకపోయినా అది మాయాజాలం లాంటిది' అంటూ పోస్ట్ పెట్టింది. మిలింద్ తన మనసులోని మాటలు చెబుతున్నప్పుడు నేను సినిమా ప్రేమికురాలిగా మారిపోయా. బ్యాక్‌గ్రౌండ్ స్కోర్, స్లోమోషన్ డ్రీమ్స్ కనిపించాయి. అతను లాజిక్‌గా మాట్లాడుతాడు. ప్రశాంతంగా ఉన్నాడు. అతను అడిగిన సందర్భంలో గాల్లో తేలినట్లు అనిపించింది. నా కళ్లలో కన్నీళ్లు తిరిగాయి. నా మైండ్ ,లో ఇంకే ఆలోచనలు లేవు. ఎందుకంటే ఇది నిజమైన ప్రేమ? ఇది ఎల్లప్పుడూ పరిపూర్ణంగా ఉండకపోవచ్చు. కానీ, ఇదొక మ్యాజిక్' అంటూ అవికా గోర్ పేర్కొంది. ఇదిలా ఉండగా.. అవికా గోర్, మిలింద్ 2020 సంవత్సరంలో డేటింగ్‌లో ఉన్నారు. దాదాపు 5 సంవత్సరాలుగా డేటింగ్ చేస్తున్న ఇద్దరు.. తాజాగా నిశ్చితార్థం చేసుకున్నారు. అవికా ఇప్పటికే చిన్నతనంలోనే టీవీ సీరియల్స్‌లో నటించింది. అవికా నటించిన బాలికా వధు సీరియల్‌కు భారీ రెస్పాన్స్ వచ్చింది. 'చిన్నారి పెళ్లి కూతురు' పేరుతో తెలుగులోనూ ప్రసారమైంది. ఆనంది పాత్రలో అందరినీ ఆకట్టుకుంది. ఆ తర్వాత తెలుగులోనూ పలు చిత్రాల్లో నటించింది. మిలింద్ చంద్వానీ ఓ సామాజిక కార్యకర్త, వ్యాపారవేత్త. అంతే కాదు సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్. ఐఐఎం అహ్మదాబాద్‌లో ఎంబీఏ చేశాడు. క్యాంప్ డైరీస్ పేరిట ఓ ఎన్‌జీవోని నడుపుతున్నాడు. 2019లో ఎంటీవీలో ప్రసారమైన 'రోడీస్ రియల్ హీరోస్' షోలో పాల్గొన్నాడు. ఆ సమయంలోనే కామన్ ఫ్రెండ్ ద్వారా అవికా గోర్, మిలింద్‌కు పరిచయం ఏర్పడింది. ఆ తర్వాత ప్రేమ చిగురించి ఇద్దరు డేటింగ్ చేశారు. త్వరలోనే పెళ్లి పీటలు ఎక్కనున్నారు.

## భారీ సెట్‌లో డ్రాగన్ పోరాటాలు?



'దేవర' విడుదలై అప్పుడే తొమ్మిది నెలలు కావొస్తున్నది. కొత్త సినిమా కోసం ఎన్టీఆర్ అభిమానులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఆగస్ట్ 14న బాలీవుడ్ 'వార్ 2'తో తారక్ రాబోతున్న విషయం తెలిసిందే. ఇక సోలో హీరోగా ఆయన నటిస్తున్న చిత్రం 'డ్రాగన్' (వర్కింగ్ టైటిల్). ప్రశాంత్‌నీల్ దర్శకత్వంలో రూపొందుతోన్న ఈ చిత్రం షూటింగ్ కూడా ఓవైపు గప్‌చుప్‌గా జరిగిపోతున్నది. ఇప్పటికే దర్శకుడు ప్రశాంత్‌నీల్ ఈ సినిమాకు సంబంధించిన కొన్ని కీలక సన్నివేశాలను చిత్రీకరించారు. తాజాగా వినిపిస్తున్న అప్‌డేట్ ప్రకారం ఈ నెల 3వ వారం నుంచి కొత్త షెడ్యూల్‌ని మొదలుపెట్టనున్నారట.

దీనికోసం బెంగళూర్‌లో ఓ భారీ సెట్‌ని కూడా నిర్మించారట. ఈ సెట్‌లో ఎన్టీఆర్‌పై కీలక సన్నివేశాలను తెరకెక్కిస్తారట. ఈ సీక్వెన్స్‌లో ప్రకాశ్‌రాజ్ కూడా పాల్గొంటారని సమాచారం. సినిమా మొత్తానికి ఈ సన్నివేశాలు మెయిన్ హైలైట్‌గా నిలుస్తాయని తెలుస్తున్నది. ఎన్టీఆర్ కెరీర్‌లోని అత్యుత్తమ చిత్రాల్లో ఒకటిగా 'డ్రాగన్'ను నిలిపేందుకు ప్రశాంత్‌నీల్ ఎంతో శ్రమిస్తున్నారని, స్క్రిప్ట్ కోసం ఆయన ఎక్కువ సమయం తీసుకోవడానికి కారణం కూడా అదేని 'డ్రాగన్' టీమ్ చెబుతున్నది. మైత్రీ మూవీమేకర్స్, ఎన్టీఆర్ ఆర్ట్స్ కలిసి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్న విషయం తెలిసిందే.



## రూ. 5 వేలతో కెరీర్ మొదలు పెట్టింది..

చూడచక్కని రూపంతో ఆకట్టుకునే ఆ భామ డాన్స్‌ల్లో తోపు ఎవరో గుర్తుపట్టూరా.? స్టేజ్ పై ఆమె డాన్స్ చేస్తే అలా చూస్తూ ఉండిపోవాల్సిందే. ఆ బ్యూటీ మన రెబల్ స్టార్ ప్రభాస్ తో ఆడిపాడింది. ఆమె మరెవరో కాదు నోరా ఫతేహి. బాలీవుడ్ ఇండస్ట్రీలో తనదైన ముద్ర వేసింది నోరా ఫతేహి. నోరా ఫతేహికి దేశవ్యాప్తంగా అభిమానులు ఉన్నారు. స్పెషల్ సాంగ్స్ కు పెట్టింది పేరు ఈ అమ్మడు. నోరా ఫతేహి ఎక్కడ ఉన్నా ఆ వైబ్ నెక్స్ట్ లెవల్ లో ఉంటుంది.

నోరా ఇండస్ట్రీలోకి రాక ముందు చాలా సవాళ్ళను ఎదుర్కొంది. ఇండస్ట్రీలోకి అడుగుపెట్టాలని చాలా ప్రయత్నాలు చేసింది ఈ బ్యూటీ. అలాగే సినీ స్టూడియోల చుట్టూ తిరిగింది. ఎన్నో ఆడిషన్స్ ఇచ్చింది. కెనడా నుంచి చేతిలో రూ. 5వేలతో ఇండియాలో అడుగు పెట్టిందట నోరా. అవకాశాల కోసం చెప్పులు అరిగేలా తిరిగిందట. కడుపు నింపుకోవడానికి ఒక్క గుడ్డు, ఒక్క బ్రేడ్ మాత్రమే తినేదట అప్పట్లో.. ఇప్పుడు ఆమె ఓ స్టార్.. స్పెషల్ సాంగ్స్ కు కేరాఫ్ అడ్రస్. 5 నిమిషాల సాంగ్ కోసం రూ. రెండు కోట్లకు పైగా వసూల్ చేస్తుంది. అలాగే ఈ చిన్నదాని ఆస్తిపాస్తులు రూ. 50కోట్లకు పైనే ఉన్నాయట.

## కాల్ సెంటర్‌లో జాబ్ మానేసి..

కొంతమంది హీరోయిన్స్ ఒకటి రెండు చిత్రాలతో చాలా ఫేమస్ అయిపోతుంటారు. అందం, అభినయంతో ప్రేక్షకులను ఆకట్టుకుంటారు. అతి తక్కువ సమయంలోనే కథానాయికగా గుర్తింపు తెచ్చుకుంటారు. కెరీర్ ప్రారంభంలోనే ఇండస్ట్రీలోని స్టార్ హీరోల సరసన అవకాశాలు అందుకుంటారు. కానీ కొంతమంది ముద్దుగుమ్మలకు ఆ తర్వాత అదృష్టం కలిసి రాదు. ఒక్క సినిమాతో ఫేమస్ అయిపోయి వెంటనే కనుమరుగవుతారు. ఇంతకూ ఆమె ఎవరో తెలుసా.? అచ్చం కత్రినా కైఫ్ లా ఉండే ఈ బ్యూటీ మరెవరో కాదు జరీన్ ఖాన్. అందాల భామ జరీన్ ఖాన్, మహారాష్ట్రకు చెందింది. ఈ ముద్దుగుమ్మ . హిందీ, తమిళం, తెలుగు, పంజాబీ సినిమాలలో నటించింది ఈ అందాల భామ. 2019లో తెలుగులో వచ్చిన గోపీచంద్ హీరోగా నటించిన చాణక్య సినిమాలో ఏజెంట్ జుబెదా పాత్రను పోషించింది ఈ అమ్మడు. సల్మాన్ ఖాన్ సహకారంతో జరీన్ ఖాన్ 2010లో వీర్ సినిమాలో యువరాణిగా బాలీవుడ్‌లోకి అడుగుపెట్టింది. ఆ తర్వాత 2011లో వచ్చిన కామెడీ బ్లాక్‌బస్టర్ సినిమా రెడీలో ఐటెమ్ సాంగ్ లో స్టెప్పులేసి మెప్పించింది. 2012 రొమాంటిక్ కామెడీ హౌస్‌ఫుల్ 2లో గ్లామరస్ మోడల్ పాత్రతో గుర్తింపు పొందింది ఈ ముద్దుగుమ్మ. 2013లో నాన్ రాజవగా పొగిరెన్ సినిమాలో ఐటెమ్ సాంగ్ మాల్గోవ్‌తో తమిళ సినిమారంగంలోకి ప్రవేశించింది. 2014లో జాట్ జేమ్స్ బాండ్ సినిమాలో ప్రముఖ పాత్రలో నటించి, బాలీవుడ్‌కి తిరిగి ఎంట్రీ ఇచ్చింది. 2015 ఎరోటిక్ థ్రిల్లర్ హేట్ స్టోరీ 3 సినిమాలో నటించింది. 2019లో యాక్షన్ థ్రిల్లర్ చాణక్య సినిమాతో తెలుగు సినిమా రంగంలోకి అడుగుపెట్టింది. ఇప్పుడు అవకాశాల కోసం ఎదురుచూస్తుంది ఈ అమ్మడు.



## నిఖిల్ సినిమా షూటింగ్‌లో భారీ ప్రమాదం..






టాలీవుడ్ యువ హీరో నిఖిల్ వైవిధ్యమైన సినిమాలు చేస్తూ ప్రేక్షకులని అలరిస్తున్న విషయం తెలిసిందే. ఆయన నటించిన కొన్ని చిత్రాలు నార్త్ ప్రేక్షకులని కూడా ఎంతగానో అలరించాయి. ప్రస్తుతం నిఖిల్ పాన్ ఇండియా లెవెల్లో సత్తా చాటుతున్నాడు. కార్తికేయ 2 సినిమా తర్వాత నిఖిల్ రేంజ్ ఏ లెవల్‌కి వెళ్లిందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. అయితే తాజాగా నిఖిల్ ది ఇండియన్ హౌస్ అనే చిత్రం చేస్తున్నాడు. ఈ చిత్ర షూటింగ్ హైదరాబాద్ లోని శంషాబాద్ సమీపంలో వేసిన సెట్లో జరుగుతుంది.

అయితే అనుకోకుండా ఊహించని ప్రమాదం సంభవించింది. సినిమాలోని సముద్ర సన్నివేశాల కోసం ఏర్పాటు చేసిన భారీ వాటర్ ట్యాంక్ అకస్మాత్తుగా పగిలిపోవడంతో లొకేషన్ మొత్తం నీట మునిగింది. ఈ ప్రమాదంలో ఒక అసిస్టెంట్ కెమెరామెన్‌కు తీవ్ర గాయాలు కాగా, ఇంకా మరికొంత మంది సిబ్బంది గాయపడ్డట్లు తెలుస్తోంది. గాయపడిన వారిని వెంటనే సమీపంలోని ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఈ ఘటనపై చిత్ర నిర్మాణ సంస్థ ఇప్పటివరకు ఎలాంటి అధికారిక ప్రకటన విడుదల చేయలేదు.

ప్రస్తుతం సెట్‌లో నెలకొన్న గందరగోళానికి సంబంధించిన విజువల్స్ ఇప్పుడు నెట్టింట చక్కర్లు కొడుతున్నాయి. మరి ఆ సమయంలో హీరో నిఖిల్ సిద్ధార్థ్ సెట్‌లో ఉన్నారా లేదా అనే విషయంపై కూడా స్పష్టత లేదు. ఈ ఘటనతో సెటప్ మొత్తం ధ్వంసం అయినట్టు చెబుతున్నారు. తీవ్ర ఆర్థిక నష్టం కూడా సంభవించినట్లు టాక్ వినిపిస్తుంది.. ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది. అలానే పరిస్థితిని సమీక్షించిన యూనిట్ ప్రస్తుతం షూటింగ్‌ను తాత్కాలికంగా నిలిపివేసినట్టు సమాచారం.

Printed and Published & Owned by MOTHE RAGHU THIRUPATHI REDDY, Printed at DOLPHIN GRAPHICS, #24-88/1, L.N. Colony, IDA Uppal, Hyderabad, Medchal-Malkajgiri, telangana-500039.
Published at # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500039. Editor: M. R. Thirupathi Reddy. Cell: 9391 544 889 RNI No: TELTEL12264. email: jayabherinews@gmail.com, www.jayabheridaily.com